బీకేఎంయూ జిల్లా మహాసభ దృశ్యమాలిక

మహాసభలో మాట్లాడుతున్న బీకేఎంయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అవుల శేఖర్

హాజరైన జిల్లా నాయకులు

బీకేఎంయూ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న గుర్రంకొండ సత్యానందం

విశాలాంధ్ర గుంటూరు జిల్లా

యువగళం జయప్రదం చేయాలి

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: యువగళం జనప్రభంజనంగా సాగుతుందని... వైసీపీ గుండెల్లో వణుకు మొదలయిందని... యువత విద్యార్థులు పెద్దఎత్తున యువగళంలో పాల్గొని జయప్రదం చేయాలని గుంటూరు జిల్లా తెలుగుయువత తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ పిలుపునిచ్చారు. టీడీపీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర గుంటూరు పార్లమెంట్ పరిధిలోకి తాడికొండ నియోజకవర్గం సిరిపురం గ్రామ శివారులో 12న సాయంత్రం ప్రవేశిస్తుందని 13 ఉదయం పూర్తిస్థాయిలో సిరిపురం గ్రామంలో నుండి పాదయాత్రగా యువనేత ముందుకు సాగనున్న నేపథ్యంలో యువత, విద్యార్థులతో పాటు నిరుద్యోగులు పెద్ద ఎత్తున స్వాగతం పలకాలని పిలుపునిచ్చారు.

యువగళం విజయవంతం చేయండి

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: గుంటూరు పార్లమెంట్ పరిధిలో జరగబోయే టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాద యాత్రను గుంటూరు పశ్చిమ నియోజకవర్గ శ్రేణులు భారీ ఎత్తున తరలి విజయవంతం చేయాలని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర (నానీ) సూచించారు. శుక్రవారం టీడీపీ ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర, నియోజకవర్గ పరిశీలకులు సింహాద్రి కనకాచారి ఆధ్వర్యంలో నియోజకవర్గ వాణిజ్య విభాగం కార్యవర్గ నేతలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కనకాచారి మాట్లాడుతూ భవిష్యత్తుకి గ్యారంటీని ఇస్తూ ప్రజల్లోకి వస్తున్న నారా లోకేష్‌కు మద్దతు తెలుపుటకు నియోజకవర్గంలోని ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. సమావేశంలో కసుకుర్తి హనుమంతరావు, తల్లమ్ శేఖర్, అంజనేయులు, శివానంద ప్రసాద్, చంద్రశేఖర్, సాంబశివరావు, పృద్వికుమార్ తదితరులు పాల్గొన్నారు.

నేడు కేర్ వెల్‌లో మెగా వైద్య శిబిరం

విశాలాంధ్ర-గుంటూరు : లివర్ సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న పేషెంట్లకు గుంటూరువారితోట 7వ లైనులో ఉన్న కేర్ వెల్ హాస్పిటల్ ప్రాంగణంలో శనివారం మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు గ్యాస్ట్రో అండ్ లివర్ స్పెషలిస్ట్ డాక్టర్ షేక్ నాగూర్ భాష శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. లివర్ సంబంధిత సమస్యలతో బాధపడుతున్న ఒక్కో పేషెంట్‌కు రూ.10 వేలు విలువ చేసే ఫైబ్రో స్కాన్ ద్వారా వ్యాధి నిర్ధారణ పరీక్ష చేయడం జరుగుతుందని కేర్ వెల్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ షేక్ గౌస్ భాషా తెలిపారు. కేర్ వెల్ హాస్పిటల్ యాజమాన్యం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని గుంటూరు పరిసర ప్రాంతాల్లోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సందేహాలు ఉంటే 8341713713, 9854757999 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

14 నుంచి 'నిండు నూరేళ్ల సావాసం'

విశాలాంధ్ర-గుంటూరు : తెలుగు ప్రేక్షకులకు వినోదం పంచడంలో తిరుగులేని ఛానల్ జీ తెలుగు. ఊహించని మలుపులు, ఆసక్తికర కథనాలతో సాగే సీరియల్స్‌తో ఆకట్టుకుంటున్న జీ తెలుగు మరో సరికొత్త సీరియల్‌తో ముందుకు రాబోతోంది. ఓ సైనికుడి జీవితంలో ఊహించని మలుపులతో సాగే కథ నిండు నూరేళ్ల సావాసం. ఈ నెల 14 నుంచి ప్రతి రోజు రాత్రి 7 గంటలకు రానుంది. ఇండియన్ ఆర్మీ మేజర్ అమరేంద్ర వర్మ(రిచర్డ్ జోస్), అతని నలుగురు పిల్లల చుట్టూ సాగే కథ ఇది. అద్భుతమైన తారాగణం, ఆసక్తికరమైన కథాంశంతో తెరకెక్కుతున్న ఈ సీరియల్ ప్రేక్షకులకు అద్భుతమైన అనుభూతిని కలిగించనుంది. తల్లిదండ్రులు లేదా భాగస్వామిని కోల్పోవడం వల్ల ఎదుర్కొనే బాధ, బాధ్యతలు, అవధుల్లేని తల్లిప్రేమ... వంటి భావోద్వేగ అంశాలతో అల్లుకున్న ఈ కథ తప్పకుండా ప్రేక్షకుల హృదయాలను హత్తుకుంటుంది.

నేడు రాపోర్టు షూ స్టోర్ ప్రారంభం

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: స్థానిక లక్ష్మీ పురం మెయిన్ రోడ్‌లో ఆధునిక సౌకర్యాలతో నెల కొల్పిన రాపోర్టు ఫుట్‌వేర్ షోరూంని శనివారం ఉద యం 10 గంటలకు ప్రారంభించనున్నామని రాపోర్టు డైరెక్టర్ బోడేపూడి తేజ తెలిపారు. శుక్రవారం షోరూం ప్రాంగణంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎంపీ శ్రీ కృష్ణదేవరాయులు, స్థానిక ప్రజాప్రతినిదులు హాజరుకానున్నట్లు తెలిపారు. షూ కస్టమైజేషన్, షూ లాండ్రి, నడకను ఎనలైజ్ చేసి నడకకు తగ్గ పాద రక్షకులు తయారు చేసి ఇస్తారని తెలియజేశారు. ప్రారంభోత్సవం సందర్భంగా ఈ నెల 15వ తేదీ వరకు 10శాతం రాయితీ ఇస్తారని తెలిపారు. కార్యక్రమంలో ప్రాజెక్ట్ మేనేజర్ బి.పేరయ్య, జోనల్ మేనేజర్ ప్రభాకర్ రెడ్డి, రాపోర్ట్ స్టోర్ మేనేజర్ శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, **GEETHA DEVI SALESHA** (Old Name) W/o. **PRAKASH CHAND**, R/o.D.No.22-8-55, Walcotdadalane, Lalapet, Guntur - 522003, Guntur District, Andhra Pradesh, have changed my name to **GEETHA DEVI**. Hereafter my name is known as **GEETHA DEVI**.

చిన్ని పిచ్చయ్యకు సీపీఐ నాయకుల నివాళి

విశాలాంధ్ర-మంగళగిరి : మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్, మంగళగిరి నియోజకవర్గ కమిటీ మెంబర్, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ మాజీ కార్యదర్శి కామ్రేడ్ చిన్ని పిచ్చయ్య 13వ వర్ధంతి చిన్ని సత్యనారాయణ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా శుక్రవారం మంగళగిరి ద్వారకా నగర్, గాలిగోపురం సెంటర్లలో ఆయన విగ్రహాలకు సీపీఐ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సభలో నాయకులు మాట్లాడుతూ ఎన్నో పోరాటాలు చేసి తన కంటూ ప్రజలలో ప్రత్యేక సుస్థిర స్థానం ఏర్పరచుకున్నారని కొనియాడారు. మంగళగిరి ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఎన్నో పోరాటాలు చేశారని, అంతేకాక ప్రతి రోజు ఉదయం ప్రతి ఇంటికి వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకుని ఆయా అధికారుల దగ్గరకు ఆ సమస్యలను

తీసుకెళ్లి పరిష్కార దిశగా మార్గాలు చూపేవారన్నారు. ఇందిరానగర్, కొప్పురావు కాలనీ, రత్నాల చెరువులలో పేదలకు ఇళ్ల స్థలాలు ఇప్పించడంలో చిన్ని పిచ్చయ్య కృషి ఎనలేనిదని, అటువంటి మహోన్నతమైన నాయకుడిని కోల్పోవడం చాలా బాధాకరమన్నారు. అందరూ ఆయన అడుగుజాడల్లో నడవాలని, ఆశయ సాధన కోసం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరు పతయ్య, జాలాది జాన్ బాబు, యార్లగడ్డ వెంకటేశ్వరరావు, నందం బ్రహ్మేశ్వరరావు, కంచర్ల కాశయ్య, అన్నవరపు ప్రభాకర్, చిన్ని సత్యనారాయణ, దారా గురునాథ, ఉడత శ్రీనివాసరావు, పిల్లలమర్రి నాగేశ్వరరావు, బత్తూరి మోహనరావు, సందుపట్ల భూపతి, కోడూరి సాంబశివరావు, దేవర వెంకటేశ్వరరావు, ముక్కంటి, గంజి వెంకయ్య, కుర్ర వాసు, దొడ్డి ఈశ్వరరావు, బాపనపల్లి శ్రీనివాసరావు, ఉయ్యాల సత్యనారాయణ, గోహార్ జానీ, యార్లగడ్డ శివ గోపి, వెంకటమణి, ఆళ్ళమూడి హానోక్ బాబు పాల్గొన్నారు.

బీకేఎంయూ జిల్లా అధ్యక్షకార్యదర్శులుగా బాలస్వామి, ఈశ్వరరావు

విశాలాంధ్ర-గుంటూరు : మల్లయ్య లింగంభవన్‌లో శుక్రవారం జరిగిన ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం (బీకేఎంయూ) జిల్లా 23వ మహాసభలో బీకేఎంయూ జిల్లా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా తుంగా బాలస్వామి, ఉపాధ్యక్షులుగా జంగాల అజయ్‌కుమార్, యార్లగడ్డ శివయ్య, గుర్రంకొండ సత్యానందం, మల్లవరపు రమణ, కార్యదర్శిగా కాబోతు ఈశ్వరరావు, సహాయ కార్యదర్శులుగా తన్నీరు ప్రభుదాసు, కంభంపాటి దేవునిదయ, షేక్ గౌస్, ట్రెజరర్‌గా గుమ్మా గంగాదేవిలను ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గాన్ని మాజీ ఎమ్మెల్సీ, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జల్లి విల్సన్, ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్‌కమార్, సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి తదితరులు అభినందనలు తెలియజేశారు.

పలు తీర్మానాలు ఆమోదం: వ్యవసాయ కార్మిక సంఘం 23వ మహాసభ పలు తీర్మానాలు ఆమోదించింది. జిల్లా ప్రభుత్వ భూమి సాగులో ఉంటున్న పేదలందరికీ సాగు పట్టాలు ఇవ్వాలని కోరుతూ భవిష్యత్ ఉద్యమం చేయాలని, కోనేరు రంగారావు భూకమిటీ సిఫార్సులను అమలు చేసి భూమి లేని ప్రతి కుటుంబానికి ఒక హెక్టారు భూమి ఇవ్వాలని, జగనన్న కాలనీలో లబ్దిదారులు ఇళ్ళు నిర్మించుకోవడానికి రూ.5 లక్షలు, సిమెంట్, ఇసుక తదితరాలు ఉచితంగా ఇవ్వాలని, ఉపాధి హామీ కూలీలకు 200 రోజులు పనిదినాలు కల్పించి, రోజు కూలీ రూ.600 ఇవ్వాలని, సమ్మర్ అలవెన్స్ పునరుద్దరణ చేయాలని, కేంద్ర బడ్జెట్‌లో ఉపాధి హామీకి రూ.2.40 లక్షల కోట్లు కేటాయించాలని, రెండు పూటల పని విధానాన్ని తీసివేయాలని, పెన్షన్ రూ.5 వేలు ఇవ్వాలని తదితర తీర్మానాలు మహాసభ ఆమోదించింది.

కేర్ టేకర్ కమిటీ అవినీతిపై విచారణ జరిపించాలి

విశాలాంధ్ర-గుంటూరు : నగరంలోని అంజుమన్ సంస్థలో కేర్ టేకర్‌గా ఉన్న కమిటీ అవినీతిపై సమగ్ర విచారణ జరిపించాలని కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు షేక్ ఉస్మాన్ వక్ఫ్ బోర్డు అధికారులను డిమాండ్ చేశారు. ఈ మేరకు వక్ఫ్ బోర్డు సీనియర్ అసిస్టెంట్ మక్ సుద్‌కు శుక్రవారం వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఉస్మాన్ మాట్లాడుతూ కేర్ టేకర్ కమిటీ పనితీరుపై పలు అనుమానాలు ఉన్నాయని అన్నారు. అంజుమన్‌కు సంవత్సరానికి వచ్చే ఆదాయం ఇంచుమించు రూ.70 లక్షల వరకు ఉంటుందని, అవి అవినీతిమయం అవుతున్నాయని ఆరోపించారు. నగరంపాలెం ఈద్గాలో శాశ్వతంగా దుకాణాలు నిర్మించే హక్కు కేర్ టేకర్ కమిటీకి లేదని అన్నారు. అంజుమన్ స్కూల్‌లో విద్యార్థుల వద్ద నుంచి వసూలు చేసే ఫీజులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. నగరంలోని ముస్లిం సోదరులు మేలుకోవాలని కోరారు. దీనిపై వక్ఫ్ బోర్డు అధికారులు సమగ్ర విచారణ జరిపించి, పలు ప్రశ్నలకు వ్రాత పూర్వకంగా సమాచారం ఇవ్వాలని, లేనిపక్షంలో నిరాహార దీక్షను చేపడతానని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ జాని గోల్డ్, సయ్యద్ సుభాని, షేక్ గౌస్, రఫీ తదితరులు పాల్గొన్నారు.

ఏటీఎం మోడల్స్‌తో అధిక దిగుబడి

విశాలాంధ్ర-ఫిరంగిపురం: ప్రకృతి వ్యవసాయంలో తక్కువ పెట్టుబడితో ఏటీఎం మోడల్స్‌తో రైతులు అధిక దిగుబడి పొందే అవకాశాలు మెండుగా ఉన్నాయని ఆంధ్రప్రదేశ్ రైతు సేవాధికార సంస్థ గుంటూరు జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ టి.రాజకుమారి అన్నారు. ఫిరంగిపురం మండలం అమీనాబాదు క్లస్టర్ గ్రామంలో ఆచార్య వెంకటరామయ్య ప్రకృతి యోగా సంజీవని ఆరోగ్య సదనము వారి ఆశ్రయంలో శుక్రవారం జరిగిన ప్రకృతి రసాయనాల ఎరువుల తయారి విధానంపై అవగాహన జరిగింది. ఈ కార్యక్రమంలో రాజకుమారి రైతులతో మాట్లాడుతూ 20 సెంట్ల భూమిలో ఎటియం మోడల్స్ బెడ్‌లో 25రకా విత్తనాలు నాటారు. 20 సెంట్లలో నాలుగున్నర అడుగులు వెడల్పుతో ప్రతి బెడ్‌కు మధ్యలో ఒక అడుగు వెడల్పు లోతులో నీటి తడుల కొరకు కాలువలను తీయించి ఈ బెడ్‌లో ప్రతి నాలుగు అంగుళాలకు ఒక వరుస చొప్పున ముల్లంగి, బీట్రూట్, కేట్లను బెడ్ల మధ్యలో ప్రతి రెండు అడుగులకు ఒక మొక్క చొప్పున స్వీట్ కార్నను ప్రతి కాలువ అంచులలో గోరు చిక్కుడు ఇరువైపులా పెట్టి, అనుములు, అలసందలు, చెట్టు చిక్కుడువంటి ఎన్నో రకాల కూరగాయలు పండించి రైతులు దిగుబడి పొందే అవకాశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో భార్గవ్, వెంకట సత్య, పడాల లిఖిత, వీర లోఈ్మ, అన్నామణి, ఇర్ల వెంకటేశ్వర్లు, రామకృష్ణ, తిరుపతిరావు, సుబ్బారావు, అమల, ప్రభావతి, అరుణ, నరేశా, ప్రశాంతి, జ్యోతి, గాయత్రి, వాణి, విజయలక్ష్మి, మేరి, పెద్దారావు, జోసఫ్, లక్ష్మారెడ్డి, రాఘవేంద్ర, రైతులు పాల్గొన్నారు.

టీఎన్‌టీయూసీ అధికార ప్రతినిధిగా మురళి

విశాలాంధ్ర-తాడేపల్లి: టీడీపీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు, జాతీయ కార్యదర్శి నారా లోకేష్ ఆదేశానుసారం రాష్ట్ర టీఎన్టీయూసీ అధికార ప్రతినిధిగా అద్దంకి మురళిని నియమించినట్లు శుక్రవారం తాడేపల్లి టిడిపి అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు ఓ ప్రకటనలో తెలిపారు. అద్దంకి మురళి మాట్లాడుతూ నాకు ఈ పదవి రావడానికి కృషి చేసిన టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య, టీడీపీ తాడేపల్లి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావులకు ధన్యవాదాలు తెలిపారు.

స్వయం సహాయక సంఘాలకు సున్నా వడ్డీ

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: సంవత్సర కాలంలో సకాలంలో చెల్లించిన రుణాలకు వడ్డీ మొత్తాన్ని ప్రభుత్వం లబ్ధిదారుల ఖాతల్లో జమ చేస్తుందని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం అమలాపురం డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా నుండి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రారంభించిన 4వ విడత వైయస్సార్ సున్నా వడ్డీ కార్యక్రమ ప్రత్యక్ష ప్రసారాన్ని గుంటూరు కలక్టరేట్ శంకరన్ హాల్ నుండి కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, కుమ్మరి శాలివాహన కార్పొరేషన్ ఛైర్మన్ యం.పురుషోత్తం, మార్కెట్ యార్డు ఛైర్మన్ నిమ్మకాయల రాజ నారాయణ, డిప్యూటీ మేయర్ సజీలా, డైరెక్టర్ ఏ.పి టిడ్కో కాసూరి నాగేశ్వరిలతో కలసి వీక్షించారు. అనంతరం జిల్లాలో నాల్గవ విడత 2022-23 ఆర్థిక సంవత్స రానికి 34,238 స్వయం సహాయక సంఘాలకు చెందిన 3,68,729 మంది సభ్యులకు రూ.52,84,00,000ల చెక్కును అందించారు. డీఆర్డీఏ పీడీ హరిహరనాథ్, మెప్మా పీడీ వెంకట నారాయణ, ఎల్‌డిఎం మహిపాల్ రెడ్డి, స్వయం సహాయక సంఘాల జిల్లా అధ్యక్షురాలు శారమ్మ, జిల్లా అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

పనుల పురోగతిపై రోజువారీ నివేదిక ఇవ్వాలి

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: అభివృద్ధి పనుల పురోగతిపై రోజువారీ నివే దిక ఇవ్వాలని, పనుల్లో జాప్యం లేకుండా నిర్దేశిత గడువు మేరకు జరిగేలా చర్యలు తీసుకోవాలని నగర కమిషనర్ కీర్తి చేకూరి ఆదేశించారు. శుక్రవారం కమిషనర్ క్యాంప్ కార్యాలయంలో ఇంజినీరింగ్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పనుల్లో నాణ్యతా ప్రమాణాల విషయంలో రాజీ లేదని, ఎక్కడైనా గుర్తిస్తే సంబందిత అధి కారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. గడప గడపకు మన ప్రభుత్వం పనులు వేగంగా జరగాలని, పనులు పూర్తి అయిన వాటికి బిల్స్ అప్ లోడ్ చేయాలన్నారు. రోడ్ల విస్తరణ పనులను పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్ అధికారులు సమన్వయంతో చేపట్టాలన్నారు. చెత్త తరలింపు ఈ.ఆటోల జిపిఎస్ రిపోర్ట్ ప్రతి రోజు పంపాలని, ఎక్కడైనా చార్జింగ్ పాయింట్స్ సమస్య ఉంటే వెంటనే మరమత్తులు చేయించాలని ఆదేశించారు. సమావేశంలో ఈ.ఈ.లు సుందర్రామిరెడ్డి, కొండారెడ్డి, కోటేశ్వరరావు, శ్రీనివాసరావు, డి.ఈ.ఈ.లు పాల్గొన్నారు.

ఎలక్ట్రికల్ సేఫ్టీ ప్రమాణాలు తప్పక పాటించాలి

విశాలాంధ్ర-గుంటూరు : వినియోగదారులందరూ ఎలక్ట్రికల్ సేఫ్టీ ప్రమాణాలు తప్పక పాటించాలని ఏపీ ఎలక్ట్రికల్ సేఫ్టీ డైరక్టరేట్, సీఈఐజీ జి.విజయలక్ష్మి అన్నారు. విజ్ఞాన్స్ యూనివర్సిటీ ఈఈఈ డిపార్ట్‌మెంట్ విభాగంలోని ఎలక్ట్రికల్ మెయింటనెన్స్ ఆధ్వర్యంలో 'ఎలక్ట్రికల్ సేఫ్టీ' అనే అంశంపై శుక్రవారం ప్రత్యేక అతిథి ఉపన్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన జి.విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రయాణించే వాహనాలపై ప్రమాదవశాత్తు విద్యుత్ తీగలు జారిపడినా లేదా వాటికి మనం ప్రయాణించే వాహనం తగిలినట్లయితే వాహనంలో నుంచి బయటపడేందుకు హాపింగ్(గెంతడం లేదా దూకటం) విధానాన్ని అనుసరించాలన్నారు. వ్యవసాయ పంపు సెట్లకు సంబంధించి మోటారు స్టార్టర్లు స్విచ్చులు ఉన్న ఇనుప బోర్డులను విధిగా ఎర్తింగ్ చేయాలని అన్నారు. మోటార్లు తిరగని ఎడల విద్యుత్ స్తంభాలను, ట్రాన్స్‌ఫార్మర్లను మరమ్మతు నిమిత్తమై రైతులు ఎక్కరాదన్నారు. పొలాల్లో తెగిపడిన, జారిపడి తక్కువ ఎత్తులో ఉన్న విద్యుత్ వైర్లకు దూరంగా ఉండి సంబంధిత విద్యుత్ సిబ్బందికి గానీ, గ్రామ సచివాలయాల్లో ఉన్న ఎనర్జీ సహాయకులకు గానీ ఫిర్యాదు చేయాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎలక్ట్రికల్ సేఫ్టీ డైరక్టరేట్, టెక్నికల్, డిప్యూటీ ఎలక్ట్రికల్ ఇన్‌స్పెక్టర్ వి.జయబాబు, ఏపీ ఎలక్ట్రికల్ సేఫ్టీ డైరక్టరేట్ గుంటూరు డిప్యూటీ ఎలక్ట్రికల్ ఇన్‌స్పెక్టర్ పి.బాలక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

చలో విజయవాడ విజయవంతం చేయండి

విశాలాంధ్ర-దుగ్గిరాల : మండల కేంద్రమైన దుగ్గిరాలలో శుక్రవారం వీఆర్‌ఏ మండల కమిటీ అధ్యక్షులు కొండూరు మత్తయ్య ఆధ్వర్యంలో మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గుంటూరు జిల్లా అధ్యక్షుడు వడ్డే బాబు హాజరై మాట్లాడారు. ఈ నెల 25వ తేదిన చలో విజయవాడ కార్యక్రమానికి వీఆర్‌ఏలంతా సన్నద్ధంగా ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సంగయ్య, ఉపాధ్యక్షుడు రాజేష్, దుగ్గిరాల వీఆర్‌ఏలు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరా నిలిపివేత

విశాలాంధ్ర-తెనాలి : శనివారం (12వ తేదీ) పట్టణ, రూరల్ పరిసర ప్రాంతాలలో ఉదయం 9నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తారని డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి.అశోక్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

గడప గడపకు మన ప్రభుత్వం

విశాలాంధ్ర-తెనాలి : గడప గడపకు మన ప్రభుత్వం కార్యాక్రమం శుక్రవారం తెనాలి 30వ వార్డులో జరిగింది. తెనాలి శాసనసభ్యులు అన్నాబత్తుని శివకుమార్, ఛైర్ పర్సన్ ఖాలేదా నసీం, వైస్‌ఛైర్మన్ మాలేపాటి హరిప్రసాద్, వార్డు కౌన్సిలర్ కొమరాబత్తిని జయపాల్, మున్సిపల్ కమీషనర్ యం. జశ్వంతరావు పాల్గొని సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గడప గడపకు మన ప్రభుత్వం ప్రారంభించి పేదప్రజలకు ఎంతో సహాయ సహకారాలు అందిస్తున్నారన్నారు. రాష్ట్రంలో సుపరిపాలన సాగుతున్నందున ప్రజలంతా ఆనందంగా ఉన్నారని చెప్పారు. అభివృద్ధే ధ్యేయంగా పేదలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోతారని కితాబిచ్చారు. కులమత రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రజలకు ఆర్థిక సహాయం అందిచడం సంతోషదాయకం అన్నారు. వివక్షత లేని సమాజ నిర్మాణం కోసం ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారన్నారు. ఛైర్‌పర్సన్ ఖాలేదా నసీం మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో ప్రజలందరూ సుభిక్షంగా జీవిస్తున్నారని చెప్పారు. ఇంటింటికి తిరిగే సమయంలో ప్రజల నుంచి వచ్చిన సమస్యలను అర్జీలను, వార్డులోని అభివృద్ధి పనులను ఆరా తీసి ఆ పనులన్నింటిని త్వరితగతిన పూర్తి చేసి ప్రజల మన్ననలను పొందుతుందని చెప్పారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

బాబును ముంచేందుకే.. టీడీపీ చెంతకు శ్రీదేవి

విశాలాంధ్ర-ఫిరంగిపురం: వైసీపీ తాడికొండ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడను నట్టేట ముంచేందుకే నేడు టిడిపి చెంతకు చేరారని ఫిరంగిపురం మండల జడ్పిటిసి దాసరి కత్తిరేణమ్మ ఆరోపించారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ ఉండవల్లి శ్రీదేవి మేక తోలు కప్పుకున్న తోడేలని డాక్టర్‌గా వృత్తిలో ఉన్న సామాన్యురాలు శ్రీదేవికి ముఖ్యమంత్రి వైయస్. జగన్మోహన్‌రెడ్డి ఆదరించి రాజకీయ భిక్ష పెట్టారని కృతజ్ఞతా లేకుండా వైసీపీని దారుణంగా మోసం చేసిన శ్రీదేవిని ప్రజలు క్షమించరని మండిపడ్డారు. తప్పు చేసి పరారై చంద్రబాబు రక్షణలో బయటకు అడుగు పెట్టానని చెప్పడానికి శ్రీదేవి నీకు బుద్దిందా.. వైసీపీని మోసం చేసి టిడిపికి డబ్బులకు అమ్ముడుకు పోయిన నీకు మాట్లాడే అర్హత లేదని జడ్పిటిసి ప్రశ్నించారు. తాడికొండ నాయకులు, ప్రజలను నమ్మించి మోసం చేసి డబ్బులు గుంజిన వసూలు రాణి శ్రీదేవి కోసం బాధితులు ఎదురు చూస్తున్నారని గుర్తు చేశారు. శ్రీదేవికి, పవన్‌కళ్యాణ్ ఇద్దరూ ప్యాకేజీ వ్యక్తులేనని ఎద్దేవా చేశారు. కొంతమంది నాయకులు సభల్లో వైసీపీ నాయకు లపై కార్యకర్తలపై నోటికి వచ్చినట్టు అవమానకరంగా మాట్లాడుతున్నారని వీరికి రానున్న ఎన్నికల్లో విజయం సాధించి బుద్ధి చెప్పడానికి వైసీపీ సిద్ధంగా ఉందన్నారు.

పదవీ బాధ్యతలు స్వీకరించిన కోట

విశాలాంధ్ర-తాడికొండ : పొన్నెకల్లు సొసైటీ అధ్యక్షులుగా నిడుముక్కల గ్రామానికి చెందిన కోట శ్రీనివాసరావు శుక్రవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. వైసీపీ తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త కత్తెర సురేష్ కుమార్ నియామక పత్రాన్ని శ్రీనివాసరావుకు అందజేశారు. ఆయనతోపాటు సొసైటీ ఉపాధ్యక్షులు దామనబోయిన శ్రీనివాసరావు, బి.శ్రీనివాసరెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షులు శ్రీనివాసరావు మాట్లాడారు. ప్రభుత్వం తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయనన్నారు. రైతులకు అందుబాటులో ఉండి సొసైటీ అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. శ్రీనివాసరా వును పలువురు వైసీపీ నాయకులు అభినందించారు. కార్యక్రమంలో సర్పంచి మాదాసు రత్నకుమారి, యేసురత్నం, మాజీ ఎంపీపీ బండ్ల పున్నారావు, వైసీపీ నాయకులు తాళ్ల శివ నాగరాజు, బి.వెంకటేశ్వర రెడ్డి, అత్తోట అక్కయ్య, బాకీ వెంకటస్వామి, ధర్మరాజు, పద్మరాజు, తాడిబోయిన శివన్నారాయణ, గ్రామస్తులు పాల్గొన్నారు.

పోలీసు పహారా మధ్య భవనాలు తొలగింపు

విశాలాంధ్ర-పొన్నూరు : పట్టణం లోని రోడ్డు విస్తరణ పనులకు అధికారులు శుక్రవారం ఉదయం ముహూర్తం ఖరారు చేశారు. ఎమ్మెల్యే కిలారి రోశయ్య చొర వతో మున్సిపల్ డీఈ శ్రీనివాస్ పర్యవేక్షణలో రోడ్డు విస్తరణ పనులు ప్రారంభమయ్యాయి. కోర్టు వివాదాలు, భవన యజమానులు, వ్యాపారులతో ఎటువంటి అభ్యంతరాలు లేకపోవడంతో రోడ్డు విస్తరణ పనులకు లైన్ క్లియర్ అయినట్లు అధికారులు తెలిపారు. విస్తరణలో భాగంగా భారీ పోలీసు బందోబస్తు మధ్య భవనాలను అధికారులు తొలగిస్తున్నారు. పాత పోలీస్ స్టేషన్ దగ్గర నుంచి కూరగాయల మార్కెట్ వరకు 60 అడుగుల రోడ్డు విస్తరణకు పనులు ప్రారంభించినట్లు మున్సిపల్ డీఈ శ్రీనివాస్ తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యగా భారీ పోలీసు బందోబస్తు మోహరించారు.

ప్రశాంతికి పీహెచ్‌డీ

విశాలాంధ్ర-తాడేపల్లి : ఉండవల్లికి చెందిన ఇళ్ళ ప్రశాంతికు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం సోషియాలజీ అండ్ సోషల్ వర్క్ డిపార్ట్‌మెంట్‌లో పరిశోధన పత్రం సమర్పించినందుకు గాను రీసెర్చ్ సెల్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ పి.కిరణ్మయి పీహెచ్‌డీ ప్రకటించారు. సోషియాలజీ డిపార్ట్‌మెంట్ హెడ్ ప్రొఫెసర్ వంకాయలపాటి వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో ఇళ్ళ ప్రశాంతి విజయవాడ నగరంలో 'ప్రాబ్లమ్స్ ఆఫ్ ఉమెన్ స్లమ్ డ్వెల్లర్స్ ఇన్ విజయవాడ మెట్రోపాలిటీన్ ఏరియా : ఏ సోషియాలిజికల్ పెర్సపెక్టీవ్' అనే అంశంపై చేసిన పరిశోధనకు గాను పీహెచ్‌డీ ప్రకటించినట్లు డాక్టర్ కిరణ్మయి తెలియచేశారు. నోటిఫికేషన్ కాపీని ప్రొఫెసర్ వెంకటేశ్వర్లు అందచేశారు.

నేడు అమర వీరులకు ఘననివాళి

విశాలాంధ్ర-తెనాలి : దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న క్విట్‌ఇండియా ఉద్యమంలో కృషి చేసిన అందరికి నివాళులు అర్పించే కార్యక్రమం ఘనంగా జరుగుతుందని, అందరూ పాల్గొనాలని నిర్వాహకులు కోరారు. 1942లో భారత జాతీయ కాంగ్రెస్ పిలుపు మేరకు క్విట్‌ఇండియా ఉద్యమం దేశవ్యాప్తంగా మొదలైందని, దానిలో భాగంగా 1942 ఆగష్టు 12న తెనాలిలో కూడా నిర్వహించారని, ఆనాటి ఆందోళనలో జరిగిన పోలీస్ కాల్పులలో 7 ఉద్యమకారులు అసువులు బాసారని, దీంతో ప్రపంచ పటంలో తెనాలి నిలిచిపోయింది. ఆ అమర వీరుల స్మృతి చిహ్నంగా 1959లో తెనాలిలో స్మారక కట్టడాన్ని నిర్మించి ఆ స్థలానికి రణరంగ చౌక్ అని పేరుపెట్టారు. ఆ నాటి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కె.కామరాజ్ నాడర్, ముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డి సమక్షంలో ఆవిష్కరించారు. జాతీయ భావానికి, తెనాలి ప్రజల దేశ భక్తికి పోరాట పటిమకు చిహ్నం అయిన ఈ అమరవీరుల స్థూపాన్ని ప్రతి సంవత్సరం ఆగస్టు 12న ఇక్కడ అమరవీరులను స్మరిస్తూ అధికార కార్యక్రమం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి మంత్రులు ధర్మాన ప్రసాదరావు, అంబటి రాంబాబు, ఎంపీ ఆళ్ళ వెంకటరమణ, ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్, మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్, నక్కా ఆనందబాబు, జిల్లా కలెక్టర్, ఎస్పీ, మరికొందరు ప్రముఖులు రానున్నారు.

జర్నలిస్ట్ 'చిమ్మన' పేరిట చేనేత మగ్గం షెడ్డు నిర్మాణం

విశాలాంధ్ర-మంగళగిరి : చేనేత కార్మికుల జీవన పరిస్థితులు, చేనేత రంగం అభివృద్ధికి ఆనాటి సీపీఐ నాయకులు, సీనియర్ జర్నలిస్ట్, చైతన్యగంగ బిరుదు కలిగిన చిమ్మన నాగభూషణం చేనేత రంగానికి చేసిన సేవలను గుర్తిస్తూ జాతీయ చేనేత దినోత్సవం నాడు నూతనంగా నిర్మించిన చేనేత మగ్గం షెడ్డుకు ఆయన పేరు పెట్టడంపై తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం హర్షం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా శుక్రవారం తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం గౌరవ సలహాదారు, సీనియర్ జర్నలిస్ట్ ఈపూరి రాజారత్నం ఆధ్వర్యంలో సంఘం సభ్యులు మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ళ రామకృష్ణారెడ్డిని ఆయన కార్యాలయంలో కలిశారు. తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మేడవరపు రంగనాయకులు ఆధ్వర్యంలో నరసరావుపేట, గుంటూరు, విజయవాడ, మంగళగిరి ప్రాంతాలకు చెందిన పలువురు తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం సభ్యులు ఎమ్మెల్యేని కలిశారు. జ్ఞాపికను ఎమ్మెల్యేకు అందించి చిమ్మన నాగభూషణంకి కల్పించిన గౌరవ స్థానంపై కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం రాష్ట్ర కోశాధికారి రాజుపాలెం కోటేశ్వరరావు, గుంటూరు జిల్లా కన్వీనర్ బోడపాటి సుబ్బారావు, ఉపాధ్యక్షులు మామిడాల శ్రీనివాస్, లీగల్ అడ్వైజర్ దద్దాల జగదీష్, సంఘం సభ్యులు వేణు, ఉదయ్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ 4వ అదనపు డిస్ట్రిక్ సెషన్ జడ్జి కం ఫ్యామిలీ కోర్టు జడ్జి - విజయవాడ
Crl. M.P No : 832/2022 ఇన్
M.C.No: 880/2021

బిట్వీన్ :
షేక్ రేష్మా భర్త మీరావలి, వయస్సు 23సం॥ ముస్లిం, డోరునెం : 41-16-9, కాటూరి వారి వీధి కృష్ణలంక, విజయవాడ - 520013
- పిటిషనరు

మరియు

షేక్ మీరావలి తండ్రి కాజావలి వయస్సు 35సం॥ ముస్లిం, డోరునెం :1-728/ఎ72, బాపనయ్య నగర్, బ్లాక్ నెం :1, మంగళగిరి, గుంటూరు జిల్లా
- రెస్పాండెంట్

పై నెంబరు **Crl. M.P No : 832/2022** లో రెస్పాండెంట్ నోటీసులు తీసుకోకుండా కాలయాపన చేస్తున్నందున్న రెస్పాండెంట్ యొక్క హాజరు నిమిత్తం **ది.31-08-2023కి** ప్రత్యామ్నాయ సర్వీసుగా మహారాజశ్రీ కోర్టువారు వాయిదా వేసివున్నారు. కావున సదరు తేదీన రెస్పాండెంట్ పైన ఉదహరించిన శ్రీకోర్టులో **ఉదయం గం.10.30ని॥** లకు హాజరై ఆక్షేపణలు అభ్యంతరములు తెలుపుకోగలరు. లేని పక్షంలో పరీక్షమున తీర్మానించబడునని తెలియచేయటమైనది.

వాయిదా తేది : 31-08-2023
(శ్రీకోర్టు వారి ఉత్తర్వులను అనుసరించి)

గుంటూరు 11-08-2023 — షేక్ రేష్మా భర్త మీరావలి

In the Court of the Hon'ble II Addl Dist. Judge, Guntur
IA 392/2021 In O.S. 332/2018
Between :
Guntupalli Sambrajyam - Petitioner/Defendant
And
Mannava Prameela Rani & Others - Respondents/ Plaintiffs
To,
R4 **మన్నవ కనక రత్న కుమారి, భర్త లేటు శ్రీమన్నారాయణ,** హిందు, 55సం॥రాలు, గృహిణి, ఆర్/ఓ.4-4-152,7/3 చంద్రమౌళినగర్ గుంటూరు.

పై నెంబరు పిటీషన్‌ను తగు పరిహారములు కోరుచూ పిటిషనరు/ప్రతివాది దాఖలు చేసి సదరు పిటీషనులో **4వ రెస్పాండెంట్** అయిన మీకు పలు పర్యాయములు కోర్టు నోటీసులు పంపించినను బుద్ధిపూర్వకంగా తీసుకొనక కాలయాపన చేస్తున్నందు వలన శ్రీకోర్టు వారు మీ హాజరు నిమిత్తమై ఈపేపరు ప్రకటన ద్వారా ఉత్తర్వులు జారీ చేసియున్నారు. కనుక సదరు పిటీషనులో **4వ రెస్పాండెంట్** అయిన మీరు **ది.29-08-2023 ఉదయం గం॥ 10.30ని॥లకు** పై చెప్పిన కోర్టువారి ఎదుట హాజరై సదరు పిటిషనులో మీకు గల ఆక్షేపణలను తెలుపగలరు. లేనియెడల సదరు పిటీషన్‌ను మీ పరోక్షమందు తీర్మానము చేయబడునని తెలియజేయటమైనది.
వాయిదా తేది : 29-08-2023
గోవిందరాజుశాయికృష్ణ శ్రీనివాస్
పిటీషనరు/ప్రతివాది తరపు న్యాయవాది
గుంటూరు

In the Court of the Hon'ble II Addl Dist. Judge, Guntur
IA 393/2021 In O.S. 332/2018
Between :
Guntupalli Sambrajyam - Petitioner/Defendant
And
Mannava Prameela Rani & Others - Respondents/ Plaintiffs
To,
R4 **మన్నవ కనక రత్న కుమారి, భర్త లేటు శ్రీమన్నారాయణ,** హిందు, 55సం॥రాలు, గృహిణి, ఆర్/ఓ.4-4-152,7/3 చంద్రమౌళినగర్ గుంటూరు.

పై నెంబరు పిటీషన్‌ను తగు పరిహారములు కోరుచూ పిటిషనరు/ప్రతివాది దాఖలు చేసి సదరు పిటీషనులో **4వ రెస్పాండెంట్** అయిన మీకు పలు పర్యాయములు కోర్టు నోటీసులు పంపించినను బుద్ధిపూర్వకంగా తీసుకొనక కాలయాపన చేస్తున్నందు వలన శ్రీకోర్టు వారు మీ హాజరు నిమిత్తమై ఈపేపరు ప్రకటన ద్వారా ఉత్తర్వులు జారీ చేసియున్నారు. కనుక సదరు పిటీషనులో **4వ రెస్పాండెంట్** అయిన మీరు **ది.29-08-2023 ఉదయం గం॥ 10.30ని॥లకు** పై చెప్పిన కోర్టువారి ఎదుట హాజరై సదరు పిటిషనులో మీకు గల ఆక్షేపణలను తెలుపగలరు. లేనియెడల సదరు పిటీషన్‌ను మీ పరోక్షమందు తీర్మానము చేయబడునని తెలియజేయటమైనది.
వాయిదా తేది : 29-08-2023
గోవిందరాజుశాయికృష్ణ శ్రీనివాస్
పిటీషనరు/ప్రతివాది తరపు న్యాయవాది
గుంటూరు

In the Court of the Hon'ble II Addl Dist. Judge, Guntur
IA 394/2021 In O.S. 332/2018
Between :
Guntupalli Sambrajyam - Petitioner/Defendant
And
Mannava Prameela Rani & Others - Respondents/ Plaintiffs
To,
R4 **మన్నవ కనక రత్న కుమారి, భర్త లేటు శ్రీమన్నారాయణ,** హిందు, 55సం॥రాలు, గృహిణి, ఆర్/ఓ.4-4-152,7/3 చంద్రమౌళినగర్ గుంటూరు.

పై నెంబరు పిటీషన్‌ను తగు పరిహారములు కోరుచూ పిటిషనరు/ప్రతివాది దాఖలు చేసి సదరు పిటీషనులో **4వ రెస్పాండెంట్** అయిన మీకు పలు పర్యాయములు కోర్టు నోటీసులు పంపించినను బుద్ధిపూర్వకంగా తీసుకొనక కాలయాపన చేస్తున్నందు వలన శ్రీకోర్టు వారు మీ హాజరు నిమిత్తమై ఈపేపరు ప్రకటన ద్వారా ఉత్తర్వులు జారీ చేసియున్నారు. కనుక సదరు పిటీషనులో **4వ రెస్పాండెంట్** అయిన మీరు **ది.29-08-2023 ఉదయం గం॥ 10.30ని॥లకు** పై చెప్పిన కోర్టువారి ఎదుట హాజరై సదరు పిటిషనులో మీకు గల ఆక్షేపణలను తెలుపగలరు. లేనియెడల సదరు పిటీషన్‌ను మీ పరోక్షమందు తీర్మానము చేయబడునని తెలియజేయటమైనది.
వాయిదా తేది : 29-08-2023
గోవిందరాజుశాయికృష్ణ శ్రీనివాస్
పిటీషనరు/ప్రతివాది తరపు న్యాయవాది
గుంటూరు

విశాలాంధ్ర పల్నాడు జిల్లా

మందపాటి నాగిరెడ్డి సేవలు మరువలేనివి

విశాలాంధ్ర-దాచేపల్లి : ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడిన వ్యక్తి కామ్రేడ్ మందపాటి నాగిరెడ్డి అని జర్మన్(పార్లమెంట్) సెనేట్ సభ్యులు డాక్టర్ గుజ్జుల రవీంద్ర రెడ్డి అన్నారు. శుక్రవారం ఇరికేపల్లి గ్రామంలోని మందపాటి నాగిరెడ్డి స్థూపాన్ని సందర్శించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి మాట్లాడుతూ నాగిరెడ్డి, గుజ్జుల యలమందారెడ్డి పోరాటాల ఫలితంగా నాగార్జునసాగర్ ప్రాజెక్టు త్వరగా పూర్తయింది అన్నారు. కమ్యూనిస్టు నాయకులుగా రైతు సమస్యలు కార్మిక సమస్యల మీద అనేక పోరాటాలు చేసి ప్రజా సమస్యలను పరిష్కరించారన్నారు. తమ జీవితం మొత్తం ప్రజల కోసం అంకితం చేసిన నిస్వార్థ కమ్యూనిస్టు నాగిరెడ్డి అని ఆయన ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు నడవాలని అన్నారు. కార్యక్రమంలో సీపీఐ గురజాల నియోజకవర్గ కార్యదర్శి మందపాటి రమణారెడ్డి, మండల కార్యదర్శి కె.వెంకట్రావు, బుర్రి కృష్ణారెడ్డి, డాక్టర్ క్రాంతి కుమార్, నడికుడి మాజీ సర్పంచులు బుర్రి విజయకుమార్ రెడ్డి, మందపాటి రమేష్ రెడ్డి, యడ్ల భాస్కర్, ఆనంద్ కుమార్, షేక్ గాలిషా, రామయ్య, సైదా, ఎం.రామిరెడ్డి, కోలా జంపాల చంద్రశేఖర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, శివారెడ్డి, వీరారెడ్డి, నాదెండ్ల రత్నం, పత్రా రమేష్ బాబు, కొల్లూరు నరసింహారావు, మహిళా సంఘం నాయకులు లంకా శాంతి, ఎం.రమాదేవి, జి.జయ తదితరులు పాల్గొన్నార్ను

అవినీతిపై విజిలెన్స్‌కు ఫిర్యాదు చేస్తాం

విశాలాంధ్ర-చిలకలూరిపేట: పేదలకు అన్న క్యాంటీన్ ద్వారా పత్తిపాటి ఫౌండేషన్ వారు భోజనం పెడుతుంటే అన్నా క్యాంటీన్‌కు తాళాలు వేయడం పేదల పొట్ట కొట్టడమేనని చిలకలూరిపేట పురపాలక సంఘ మాజీ కౌన్సిల్ ప్రతిపక్ష నేత జమాల్ భాష అన్నారు. అన్న క్యాంటీన్ తాళాలు వేయడంపై పేదలు తిరగబడే రోజు వస్తుందని ఆయన అన్నారు. పురపాలక సంఘంలో అనేక కుంభకోణాలు జరుగుతున్నాయని, నామినేషన్ పద్ధతి మీద జరిగిన రెండు కోట్ల 70 లక్షల రూపాయలు విజిలెన్స్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు జమాల్ బాషా వెల్లడించారు. కొద్ది రోజుల నుండి ఒక ఔట్సోర్సింగ్ మహిళా ఉద్యోగిని లక్షల్లో స్కాం చేసిందని దీనిపైన కూడా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు జమాల్ బాషా తెలియజేశారు. వర్షానికి రోడ్లు జలమయమయ్యాయని, క్యాంటీన్ కి తాళాలు వేయటం పై ఉన్న శ్రద్ధను పట్టణ అభివృద్ధి పై పెట్టాలని జమాల్ బాషా కోరారు.

గాయపడిన మహిళ మృతి

విశాలాంధ్ర-యడ్లపాడు: దినం కార్యక్రమానికి వెళుతూ బైక్ పైనుండి పడి చికిత్స పొందుతూ మహిళ మృతి చెందిన సంఘటన. పోలీసుల వివరాలిలా వున్నాయి. ప్రత్తిపాడు మండలం లోని కోయవారిపాలెం గ్రామ నివాసి వంకదావత్ రమాదేవి (52) కుమారుడు నాగరాజుతో బైక్ మీద కారంపూడి గ్రామంలోని మేకల దిన్నె తండాకు పెద్దఖర్మ కార్యక్రమానికి గురువారం వెళుతూ బోయపాలెం గ్రామం వద్ద కుక్క అడ్డు రావడంతో బైక్ అదుపుతప్పి పడిపోయారు. రమాదేవి తలకు తీవ్ర గాయాలయ్యాయి. 108 అంబులెన్స్‌లో గుంటూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. చికిత్స పొందుతూ అదే రోజు రాత్రి మరణించినట్లు పోలీసులు తెలిపారు.

ఓటర్ల నమోదుపై టీడీపీ సమావేశం

విశాలాంధ్ర-నాదెండ్ల: మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బండారుపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో క్లస్టర్ వన్ ఇన్చార్జి మల్లవరపు జయ ప్రసాద్ బూత్ కన్వీనర్లతో నాదెండ్ల మండలం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్ వెరిఫికేషన్ మహిళా శక్తి కార్యక్రమాలు గురించి, గ్రామాలలో పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన కార్యక్రమాలపై వారికి తగు సూచనలు చేశారు. ఈ సమావేశంలో కనపర్రు, చందవరం, బుక్కాపురం, సాతులూరు, ఎండు గుంపాలెం గ్రామాల బూత్ కన్వీనర్లు పాల్గొన్నారు.

దేవాలయ పునర్నిర్మాణానికి విరాళం



విశాలాంధ్ర-వినుకొండ: పట్టణ అభివృద్ధి సేవా సంఘం వారి ఆధ్వర్యంలో వినుకొండ కొండపైన వెలిసిన శ్రీ రామ లింగేశ్వర స్వామి దేవస్థాన పునర్నిర్మాణంలో భాగంగా అభివృద్ధి నిమిత్తం పట్టణ ప్రముఖ పారిశ్రామికవేత్త పెండ్యాల వెంకట పుల్లారావు, వారి కుమారులు 10 లక్షల 116 రూపాయలు పట్టణ అభివృద్ధి సేవా సంఘం కమిటీ వారికి శుక్రవారం అందజేశారు. వారికి కమిటీ వారు శాలువాలతో సత్కరించారు. ఈ నూతన కమిటీకి కూడా వారు అభినందించారు. ప్రెసిడెంట్‌గా పులిపాటి రామారావు, సెక్రటరీగా జాజుల మాల్యాద్రి, ట్రెజరర్‌గా రెడ్డి నగేష్ బాబు, వైస్ ప్రెసిడెంట్‌గా గంధం బాలి రెడ్డి, జాగర్లమూడి సుబ్బారావు, కందకట్ల అనంత కోటేశ్వరరావు, రామ తులసి రెడ్డి, గజవల్లి నాగ పవన్, తేలికపల్లి బాబు, గోవిందు నాయక్, ముఖ్యమైన కార్యనిర్వహక కమిటీ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

వైఎస్ జగన్ పేదల పక్షపాతి

విశాలాంధ్ర-వెల్దుర్తి : మండల పరిధిలోని శివలింగాపురం గ్రామంలో స్థానిక శాసనసభ్యులు ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి గడపగడపకి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ జగన్ సంక్షేమ పథకాలు అందని గడప రాష్ట్రంలో లేదని అన్నారు. ముఖ్యమంత్రి చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేని తెలుగుదేశం నాయకులు వైసీపీపై బురద జల్లే ప్రయత్నాలు చేస్తోందని, దీనిని ప్రజలు నమ్మరని అన్నారు. తిరిగి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పేదలకు ముఖ్యమంత్రి అని, ఆయన పేదల పక్షపాతి అని ఆయన తిరిగి అధికారం చేపడితెనే మరిన్ని సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు. ఆయనకు మద్దతు తెలపాల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు. గిరిజనుల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ తాడి వెంకటేశ్వర రెడ్డి, వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు కుర్రి సాయి మార్కొందా రెడ్డి, కండ్లకుంట పీఏసీఎస్ చైర్మన్ తాడికొండ పుల్లారెడ్డి, ఎంపీడీవో ప్రసాదరావు, తహశీల్దార్ కోటేశ్వరరావు నాయక్, పీఆర్ ఏఈ శ్రీనివాస రెడ్డి, వైద్యాధికారి శ్రీరామ్, వైస్ ఎంపీపీ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

995 గ్రూపులకు సున్నా వడ్డీ పథకం

విశాలాంధ్ర-రెంటచింతల: మండలంలోని 995 డ్వాక్రా గ్రూపులకు వైఎస్ఆర్ సున్నా వడ్డీ పథకం కింద రూ.1.21 కోట్లు ఆయా గ్రూపు ఖాతాలలో జమచేసినట్లు ఎంపీపీ దాసరి చౌడేశ్వరీ తెలిపారు. శుక్రవారం స్థానిక ఆర్బీకేలో జరిగిన కార్యక్రమంలో చౌడేశ్వరీ, వెలుగు సీసీ శ్రీనివాస్, డ్వాక్రా గ్రూపు మహిళలు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

విశాలాంధ్ర-రొంపిచర్ల: మండలంలో శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు మండల విద్యుత్ శాఖ ఏఇ కె.రాంబాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలో అన్ని విద్యుత్ సబ్ స్టేషన్ల పరిధిలో గల 33 కెవి లైను, విద్యుత్ లైన్ల మరమ్మతులు నిమిత్తం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని అన్నారు. ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయటం జరుగుతుందని అన్నారు. వినియోగదారులు తమకు సహకరించాలని ఆయన కోరారు.

వచ్చేది పేదల ప్రభుత్వం..

బహిరంగ సభలో నారా లోకేష్

విశాలాంధ్ర-క్రోసూరు : రాబోయేది పేదల ప్రభుత్వమని పెత్తందారుల ప్రభుత్వం కాదని ఇప్పటికే మాఫియా ప్రభుత్వానికి అర్థమై ఉంటుందని, వైసీపీ దమన కాండను ఆపాలని టీడీపీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ హెచ్చరించారు. యువగళం పాద యాత్ర క్రోసూరులోని నాలుగు రోడ్ల సెంటర్ నుంచి శుక్రవారం ప్రారంభమైంది. అందుకూరు రోడ్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో లోకేష్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి పెదకూరపాడు నియోజకవర్గం కంచుకోటలా ఉందన్నారు. నేడు ఇసుక మాఫియా, గ్రావెల్ మాఫియా, రియల్ ఎస్టేట్ మాఫియా రాజ్యమేలుతుందని, అదేవిధంగా సారాయి, గంజాయి ఏరులైపారుతుందని అన్నారు. యువత పెడదారులు పట్టే విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలు అణచివేతకు లోనవుతున్నాయని, ఈ నేపథ్యంలో పాదయాత్ర ద్వారా ప్రజాగళాన్ని వినిపించడానికి వివేకానందుడి స్ఫూర్తిగా ఆరోగ్యప్రదమైన యువతరాన్ని తయారు చేయడానికి తెలుగుదేశం పార్టీ నిర్విరామంగా కృషి చేస్తుందని లోకేష్ అన్నారు. రోడ్లు, ఎత్తిపోతల పథకాలు మరుగునపడి క్విడ్ ప్రోకో పద్ధతిలో రాజకీయాలు చేయడం ఒక్క వైసీపీకే చెల్లుతుందని, దీనికి నిదర్శనమే మూడు రాజధానులు ఏర్పాటు అన్నారు. ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబుపై రాళ్ల దాడి చేసిన వారిపై కాకుండా తమ పార్టీ వారిపై కేసులు పెట్టడం చూస్తే ఏదో సామెత చెప్పినట్లుగా ఉందని అన్నారు. ఎంతోమంది కార్యకర్తల బలిదానం మర్చిపోమని స్వర్ణాంధ్రప్రదేశ్ దిశగా తమ ప్రభుత్వం రాగానే ప్రజల ఆశయాలు, ఆలోచనల మేరకు ప్రభుత్వం నడుచుకుంటుందని యువతకు ప్రాధాన్యం ఉంటుందని, పార్టీకి చేదోడు వాదోడుగా నిలవాలని కోరారు. యువతకు ప్రాధాన్యమిచ్చేలా నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, ప్రతి రైతుకు ఏటా ఆర్థిక సాయం అదేవిధంగా రుణ మాఫీ, బీసీలకు రక్షణ చట్టం తెచ్చి వారికి ఆర్థిక స్వావలంబన చేకూర్చే విధంగా చేతివృత్తులను ప్రోత్సహించి ప్రభుత్వమే వాటిని కొని వారిని ఆర్థికంగా ఎదగడానికి చేయూతనందిస్తామని, ఎల్‌కేజీ నుంచి పీజీ వరకు విద్యను అందించడమే కాకుండా వారి వారి చదువులకు తగ్గట్టుగా ఉద్యోగాలను సృష్టించడం ద్వారా సంపాదన సృష్టిస్తామని అన్నారు. దీపం పథకం ద్వారా ఉచిత గ్యాస్ కనెక్షన్లు, తల్లికి వందనం పేరుతో ఇంటిలోని ప్రతి ఒక్కరికి ఉచిత విద్య, ఆరోగ్య బీమా అందించడం తమ పార్టీ ప్రథమ ఏజెండాగా తీసుకున్నామని అన్నారు. ఫ్లోరైడ్ బాధిత గ్రామాలైన అన్ని గ్రామాలకు మంచినీటి సదుపాయాన్ని ఏర్పాటు చేయడమే కాకుండా కేవలం స్వార్థంతో ఆటకెక్కించిన ఎత్తిపోతల పథకాలను ప్రారంభించడానికి ప్రజలంతా సమాయత్తమవ్వాలని పిలుపునిచ్చారు. అగ్రకుల పేదలకు, బీసీ, బడుగు, బలహీన వర్గాలకు, మైనారిటీలకు సబ్సిడీలను పెంచడం ద్వారా వారికి బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దడానికి ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేస్తామని, కోస్టల్ కారిడార్ ఏర్పాటు ద్వారా ప్రాంతాల మధ్య దూరం తగ్గించడం కోసం అదేవిధంగా పేదలు కూడా తమ ఆశలు, ఆశయాల మేరకు రవాణా సౌకర్యాలను భావితరాలకు అందించనున్నామని అన్నారు. మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ నియోజకవర్గంలో అడుగుపెడుతూనే వరుణ దేవుడు కరుణించడం శుభపరిణామమని అన్నారు. బహిరంగ సభలో పెదకూరపాడు నియోజకవర్గ మాజీ శాసనసభ్యుడు కొమ్మాలపాటి శ్రీధర్, మాజీ వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఏపూరి నాగేశ్వరరావు, యువత నాయకులు నలజాల కోటేశ్వరరావు, మన్నెం భద్రయ్య, అచ్చంపేట మండల నాయకులు శివయ్య, ఎస్సీ సెల్ నాయకులు, మైనార్టీ నాయకులు కరిముల్లా, గుడిపాడు భాషా, సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు బుల్ల లక్ష్మీనారాయణ, గుంటూరు మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ వెన్నా సాంబశివారెడ్డి, కాంద్రు కాశయ్య, రామారావు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ నుంచి టీడీపీలో చేరికలు

విశాలాంధ్ర-వినుకొండ: బొల్లాపల్లి మండలం పలుకూరు పంచాయతీ ఎని మీది తండాకు చెందిన 10 కుటుంబాలు శుక్రవారం వైసీపీని వీడి టీడీపీలో చేరారు. పట్టణ కార్యాలయంలో పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు సమక్షంలో బి.గోపాల్ నాయక్, శ్రీను నాయక్, లాలు నాయక్, హనుమాన్, నాయక్ గణేష్ నాయక్ పార్టీలో చేరారు. రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక పాలన జరుగుతుందని, టిడిపి ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి పనులు, నారా లోకేష్ బాబు ఇస్తున్న హామీలు, వినుకొండ నియోజకవర్గంలో గత 20 ఏళ్లగా జీవి ఆంజనేయులు అందిస్తున్న సేవా కార్యక్రమాలకు ఆకర్షితులై టీడీపీలో చేరామన్నారు. ఈ సందర్భంగా జీవి ఆంజనేయులు మాట్లాడుతూ టిడిపి అభ్యున్నతికి కృషి చేసే ప్రతి కార్యకర్తకు పార్టీలో ప్రత్యేక స్థానం ఉంటుందని తెలిపారు. రాష్ట్రంలో అరాచక పాలన సాగుతుందని, జగన్ రెడ్డి బటన్ నొక్కి ప్రజలకు చేస్తున్న దోపిడీని రాష్ట్ర ప్రజలు గమనించారని, రానున్న ఎన్నికల్లో వైసీపీకి తగిన బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. పార్టీలో చేరిన కార్యకర్తలు పార్టీ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేయాలని, కష్టపడే ప్రతి కార్యకర్తలు గుర్తించి ప్రత్యేక స్థానం కల్పించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు కార్యనిర్వ కార్యదర్శి పెమ్మస్థాని నాగేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షుడు జరపాల గోవింద నాయక్, సీనియర్ నాయకులు పెసల వెంకటనారాయణ, నియోజవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షుడు హనుమాన్ నాయక్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సేవలు అభినందనీయం

విశాలాంధ్ర-నకరికల్లు : మండల పరిధిలోని ఎస్వీఎస్ఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, చేజర్లలో విద్యారంగ అభివృద్ధికి, విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి బదిలీ పొందిన ఉపాధ్యాయులు చేసిన సేవలు అభినందనీయమని షేక్ పాహిమ్ అన్నారు. ఇటీవల నిర్వహించిన ఉపాధ్యాయుల బదిలీలలో ఎస్వీఎస్ఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, చేజర్ల నుంచి ప్రధాన ఉపాధ్యాయులు షేక్ మహమ్మద్ రసూల్‌తో సహా 8 మంది ఉపాధ్యాయులు బదిలీ పొందిన సందర్భంగా శుక్రవారం ఉపాధ్యాయులకు అభినందన సన్మాన కార్యక్రమాన్ని ఎస్వీఎస్ఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తరపున నిర్వహించారు. ప్రధాన ఉపాధ్యాయుని షేక్ పాహిం మాట్లాడుతూ భావిభారత పౌరులను తీర్చిదిద్దే ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని అన్నారు. అంకితభావంతో పనిచేసే ఉపాధ్యాయులు విద్యార్థులు, ప్రజల మనస్సులలో చిరస్థాయిగా నిలిచి ఉంటారని తెలిపారు. ఈ సందర్భంగా బదిలీ పొందిన హెచ్ఎం రసూల్, వినయ్ సాగర్, వెంకటేశ్వరరావు, భ్రమరాంబ, బాజీ, వీర సేన తదితర ఉపాధ్యాయులను శాలువాలు, మెమొంటోలు, పూలదండలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గేరా మోహనరావు, వెంకటేశ్వరరావు, షేక్ మస్తాన్ వలి, మల్లికా, లలిత, వెంకట్రావు, సుందరరావు, షేక్ గౌస్ తదితరులు పాల్గొన్నారు.

అజాదీకా అమృత్ మహోత్సవ్ చేపట్టాలి

విశాలాంధ్ర-దుర్గి: అజాదీకా అమృత్ మహోత్సవ్ కార్యక్రమాలు ప్రతి గ్రామంలో విధిగా నిర్వహించాలని ఎంపీపీ యేచూరి సునీత సాయి శంకర్ అన్నారు. మండల పరిధిలోని కోలగుట్ల, కంచరగుంట్ల, కాకిరాల గ్రామాల్లో శుక్రవారం జరిగిన అజాదీకా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈకార్యక్రమంలో భాగంగా 15వ తేదీ వరకు నా భూమి-నా దేశం, నేల తల్లికి వందనం, వీరులకు వందనం తదితర కార్యక్రమాలు జరపాలని సూచించారు. ఈసందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ, మొక్కలు నాటారు. ఈకార్యక్రమంలో జి.ఎల్ఎన్ గుప్తా, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కమిషనర్‌కు సిఫార్సు చేయండి

విశాలాంధ్ర-గుంటూరు : గుంటూరు నగరపాలక సంస్థ ఔట్‌సోర్సింగ్ కార్మికుల రుణాలకు సంబంధించి బ్యాంక్ అధికారులకు రిక్వెస్ట్ లెటర్ పంపించే విధంగా, సీఎఫ్ఎంఎస్ డిపార్ట్‌మెంట్ వారికి కార్మికుల జీతాలలో నుంచి బ్యాంకు రుణాలు నెల కిస్తీలను ఆ డిపార్ట్‌మెంట్ వారే కార్మికుల జీతాల్లో నుంచి మినహాయించి బ్యాంకుకు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని కమిషనర్‌కు సిఫార్సు చేయాలని ది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మునిసిపల్ ఇంజనీరింగ్ టౌన్ ప్లానింగ్ అండ్ శానిటేషన్ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఈదులుమూడి మధుబాబు ఆధ్వర్యంలో కార్మికులు గుంటూరు నగర మేయర్ కావటి మనోహర్ నాయుడును శుక్రవారం కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మధుబాబు మాట్లాడుతూ కార్మికుల సంక్షేమాన్ని వారి కుటుంబ సభ్యుల అవసరాలను గమనించి నగర పాలక సంస్థ అధికారులతో మాట్లాడి 3 వేల మంది కార్మికులకు బ్యాంకు రుణాలందే విధంగా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ట్రెజరర్ నాగిపోగు సుమన్, యాకోబు, వెంకట్రావు, ఏసుబాబు, నాగమణి పాల్గొన్నారు.

యువగళం అట్టర్ ఫ్లాప్: అంబటి

విశాలాంధ్ర-సత్తెనపల్లి : తెలుగుదేశం పార్టీలో ఉండి తెలుగు మాట్లాడటం రాని లోకేష్ రాజకీయ బఫూన్ అని, స్థాయికి మించి మాట్లాడి పైశాచిక ఆనందం పొందుతున్నాడని రాష్ట్ర జలవనరుల శాఖా మంత్రి అంబటి రాంబాబు లోకేష్‌పై నిప్పులు చెరిగారు. శుక్రవారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మంత్రి అంబటి మాట్లాడుతూ టీడీపీ ప్రధాన కార్యదర్శి లోకేష్ ప్రశాంతత అనమంటే ప్రశాంత అత్త అంటున్నాడని, బీసీ సోదరులను బీసీ చౌదరులను చేశాడని, పొట్ట కొస్తే అక్షరం ముక్క రాదని, నీకు పాఠాలు చెప్పడానికి వచ్చిన టీచర్లను ఏమి చేశావో మాకు తెలుసన్నారు. అసలు నీ బతుకేంటో మాకు తెలియదనుకుంటున్నావా? అంటూ అంబటి నిప్పులు చెరిగారు. పగలు వాగుతూ, రాత్రి గోకుతానంటూ నన్ను విమర్శించావని... నేను మాట్లాడితే నీ కుటుంబం అంతా బావురు మంటూ ఏడుస్తుందని ఇది గుర్తుపెట్టుకోమన్నారు. ఇక్కడ పొలాలు కొన్నానని, నిజమేనని 18 ఎకరాలు మాత్రమే కొన్నానని రేపల్లెలో ఆస్తులు అమ్ముకొని ఇక్కడ కొనుక్కుంటున్నానని శేష జీవితం ఇక్కడే గడుపుతానన్నారు. అయ్యా బోకేష్ తెనాలి రామకృష్ణుడు పుట్టింది సత్తెనపల్లిలో కాదయ్యా తెలుసుకుని మాట్లాడమన్నారు. చంద్రబాబు నాయుడు నన్ను ఆంబోతు అంటున్నారని, దానికి సమాధానంగా నేను గతంలోనే స్పష్టంగా సున్నితంగా వివరించానన్నారు. చంద్రబాబు ప్రాజెక్టుల వద్ద కాలు పెట్టగానే వర్షాలు వెనక్కిపోయాయని విమర్శించారు. అధికారం కోసం చొరబడే కన్నా లక్ష్మీనారాయణకు జగన్‌ను విమర్శించే స్థాయి లేదన్నారు. తెలుగు తమ్ముళ్లూ కన్నాను నమ్మొద్దు మంచి అవకాశం వస్తే వెళ్ళిపోతాడని హితవుపలికారు. చల్లంచర్ల సాంబశివరావు, పక్కాల సూరిబాబు, సహారా మౌలాలి, అచ్యుత శివప్రసాద్, బొంతు వెంకటరామిరెడ్డి, ఉల్లంగుల ప్రసాద్, లోకా మాధవ్, వల్లేమ్ నరసింహారావు తదితరులున్నారు.

హిందీ పరీక్షలో విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-రొంపిచర్ల: మండలంలో వి.రెడ్డిపాలెం ఎపి మోడల్ స్కూల్ విద్యార్థులు హిందీ భాష పరీక్షలో అత్యున్నత ప్రతిభ కనపరిచారని ప్రిన్సిపాల్ బి.రవినాయక్ శుక్రవారం ఒక ప్రకటన తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో అభినందన సభ ఏర్పాటు చేసి విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రిన్సిపాల్ బి.రవినాయక్ మాట్లాడుతూ పరీక్ష వ్రాసిన 400 మంది విద్యార్థులందరూ ఉత్తమ శ్రేణిలో ఉత్తీర్ణులైనారని అన్నారు. ఈ సందర్భంగా వారిని ఉపాధ్యాయులు అభినందించారు. హిందీ భాషలో రాణించేందుకు కృషి చేసిన హిందీ ఉపాధ్యాయురాలు సల్మాను బంగారు పతకంతో పాటు రాష్ట్ర భాషా భూషన్ పురస్కారము ప్రధానం చేసి సన్మానించారు. పాఠశాలలో హిందీ భాష అభివృద్ధికి కృషి చేస్తున్న ప్రిన్సిపాల్ బి.రవినాయక్ ను ఆదర్శ ప్రధాన ఆచార్య పురస్కారం ప్రధానం చేసి బంగారు పతకంతో సన్మానించారు.

యువగళం పాదయాత్రకు తరలి రావాలి

విశాలాంధ్ర-పెదకూరపాడు: ఈనెల 12వ తేదీన పెదకూరపాడులో జరుగునున్న తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ బాబు యువగళ పాదయాత్రను జయప్రదం చేయాలని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అత్తిమల రమేష్ అన్నారు. శుక్రవారం పెదకూరపాడు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల ముఖ్య నేతలతో సమావేశం నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ పెదకూరపాడు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు, ఇన్చార్జి నాయకులు కొమ్మలపాటి శ్రీధర్ పిలుపుమేరకు మండలంలోని 20 గ్రామాల నాయకులు కార్యకర్తలు, సానుభూతిపరులు పాల్గొని పాదయాత్రను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. టిడిపి సీనియర్ నాయకులు బెల్లంకొండ రాంగోపాల్రావు, భాష, ఆంజనేయులు, వడ్లమూడి అప్పారావు, గల్లా బాబురావు తదితరులు పాల్గొన్నారు.

ఫోర్జరీ, దౌర్జన్యాలపై ఫిర్యాదు

విశాలాంధ్ర-యడ్లపాడు : పలువురి డ్వాక్రా మహిళల సంతకాలను ఫోర్జరీ చేసి బ్యాంకులో రుణాలు తీసుకున్నారని ప్రశ్నిస్తున్న తమపై దౌర్జన్యం చేశారని, మహిళలను అసభ్యకరంగా దుర్భాష లాడారని యడ్లపాడు పోలీసులకు ఫిర్యాదు అందింది. తిమ్మాపురం గ్రామంలోని విజయదుర్గ డ్వాక్రా మహిళా సంఘం వీవోగా వ్యవహరిస్తున్న రావూరి రత్తమ్మ తనకు, తన గ్రూపు సభ్యులకు, లీడర్లకు, తెలియకుండా యడ్లపాడులోని వెలుగు కార్యాలయంలో, యడ్లపాడు యూనియన్ బ్యాంక్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలోను చిలకలూరిపేటలోని జీడీసీసీబీ బ్యాంకులోను తమ సంతకాలను ఫోర్జరీ చేసి రుణాలు తీసుకున్నట్లు తాము గుర్తించామని ఫిర్యాదులో పేర్కొన్నారు. దొంగ సంతకాలతో తమ సంఘం పేరు మీద రుణాలు తీసుకున్న వారిలో గ్రామ యానిమేటర్ పావులూరి రమాదేవి ప్రధాన పాత్ర వహించిందని ఫిర్యాదులో ఆరోపించారు. ఈసమస్య పై తాము ప్రశ్నించడంతో వెలుగు కార్యాలయ ఏపీఎం, సీసీ తిమ్మాపురం పంచాయతీ కార్యాలయంలో గురువారం సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశానికి యానిమేటర్ పావులూరి రమాదేవి హాజరు కాకపోవటాన్ని పలువురు ప్రశ్నించారు. ఈ క్రమంలో గ్రామానికి చెందిన పావులూరి వంశీకృష్ణ, రమాదేవి భర్త రామకృష్ణ సమావేశపు హాల్లోకి జొరబడి తమను బూతులు తిట్టారని, తిట్టవద్దని అడ్డుకున్నందుకు తమను నెట్టివేసి దౌర్జన్యం చేసారని ఈ తొక్కిసలాటలో కొంతమందికి గాయాలు కూడా అయ్యాయని రత్తమ్మ లిఖితపూర్వక ఫిర్యాదును అందజేసింది. తమకు న్యాయం చేయాలని కోరింది.

నిజమైన లబ్ధిదారులకు పథకాలు అందేలా చర్యలు

విశాలాంధ్ర-అమరావతి: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు నిజమైన లబ్ధిదారులకు అందే విధంగా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని అమరావతి మండలం ప్రజా పరిషత్తు కార్యనిర్వహణ అధికారిని పి ఉమాదేవి అన్నారు . శుక్రవారం అమరావతి మండల పరిధిలోని నెమలికలు, ఉంగుటూరు, వైకుంఠపురం, పెద్దమద్దూరు గ్రామాలలో దేశం కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల శిలాఫలకాలను ఏర్పాటు చేసి జాతీయ జెండాలు ఆవిష్కరించి అనంతరం ప్రతిజ్ఞ చేయించారు . కార్యక్రమంలో ఆయా గ్రామాలలో ఉన్న ప్రజాప్రతినిధులు, ఎంపీటీసీ సభ్యులు, గ్రామ సర్పంచులు, ఉన్నత అధికారులు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

అధికారుల మధ్య అంతర్గత పోరు

మస్టర్ డేటా చోరీ చేసిన వైనం
చోద్యం చూస్తున్న ఉన్నతాధికారులు

విశాలాంధ్ర-వినుకొండ: ఆర్టీసీ డిపో మేనేజర్ కార్యాలయంలో ఎస్టి ఐ .నాగమల్లేశ్వరరావు. డిపో మేనేజర్ కోటేశ్వరరావు నాయక్‌ల మధ్య వైరం రోజురోజుకీ పెరిగిపోతుంది. ఉన్నతాధికారులకు తెలిసినా తూతూ మంత్రంగా ఎంక్వయిరీ వేసి చేతులు దులుపుకుంటున్నారు. ఇది కార్మిక సంఘాలకు వినోదంగా మారింది. వివరాలు ఇలా ఉన్నాయి. ఇటీవల డిపో మేనేజరు తన ఇష్టం వచ్చిన రీతిలో సెలవులు ఇస్తున్నాడంటూ ఇలా అయితే సిబ్బంది లేకుండా బస్సు ఎలా తిప్పాలంటూ ఎస్టిఐం, డిఎంతో వాదులాట జరిగింది. చిలికి చిలికి పెద్ద ఘర్షణగా మారి దీనిపై ఉన్నతాధికారులు మాచర్ల డిపో మేనేజర్ పిచ్చయ్యను ఎంక్వైరీకి పంపారు. ఎలా పరిష్కరించారో ఏమో కొంతవరకు సద్దుమణిగింది. తిరిగి శుక్రవారం మరో వివాదానికి ఎస్టి ఐ.నాగమల్లేశ్వర రావు. తెర లేపారు. ఉదయం 10 గంటల సమయంలో ఎస్ టి ఐ . శీతా రెడ్డి అనే కండక్టర్ను వెంటబెట్టుకొని డి ఎం కార్యాలయంలోకి జొరబడి ఎవరి అనుమతి లేకుండా మోహన్ అనే క్లర్కు బీరువా తీసి అందులో లెడ్జర్లు లోని మస్టర్స్ డేటా వివరాలను సెల్లుతో ఫోటోలు తీస్తుండగా పక్క సీటు అతను అభ్యంతరం తెలిపారు. అయినప్పటికీ ఎస్ టి ఐ . ఫోటోలు తీయిస్తూనే ఉన్నాడు. ఇంతలో డిపో మేనేజర్ కోటేశ్వర నాయక్ తమ కార్యాలయంలోకి రాగానే ఫోటోలు తీసే వ్యవహారం కనబడింది. ఇక గతంలో మాదిరిగానే ఎస్‌టిఐ. డీఎంల మధ్య ఘర్షణ వాతావరణం చోటు చేసుకుంది.

ఇక డిఎం లెడ్జర్లు లోని వివరాలను ఫోటోలు తీసిన సీతా రెడ్డి చేత లెటర్ వ్రాయించుకున్నట్లు తెలిసింది. దీంతో ఆర్టీసీ ఉద్యోగులు కార్మికులు వరుస సంఘటనలు చూసి అవాక్కవుతు న్నారు. ఈరోజు లెడ్జర్లలో ఫోటోలు తీశారు రాబోయే రోజుల్లో డీఎం కార్యాలయంలో బస్టాండ్ లో గ్యారేజీలో ఏం వింతలు జరుగుతాయోనని కార్మికులు గుసగుసలాడు తున్నారు. ఏదేమైనప్పటికీ ఉన్నతాధికారులు జోక్యం చేసు కొని కఠినంగా వ్యవహరించి ఈ సంఘటనకు సంబం ధించిన అధికారులపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది లేనిచో వినుకొండ ఆర్టిసి డిపో అప్రతిష్ట పాలయ్యే ప్రమాదం ఉంది. కాగా ఈ విషయాన్ని డిఎం కోటేశ్వర నాయక్‌ని వివరణ అడగ్గా లెడ్జర్లు మస్టర్ డేటాను ఫోటోలు తీసినట్టు తెలుసుకున్నామని ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు తెలియపరుస్తున్నట్లు ఆయన తెలిపారు.

పంద్రాగస్టు వేడుకలు ఘనంగా నిర్వహిద్దాం

విశాలాంధ్ర-నరసరావు పేట: జిల్లాలో ఆగస్టు 15వ తేదీన స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వ హించేందుకు పటిష్టమైన ఏర్పాటు చేయాలని కలెక్టర్ శివశంకర్ లోతేటి ఆదేశించారు. నరసరావుపేట కలెక్టరేట్ లోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ స్పందన హాలులో శుక్రవారం ఆయా శాఖల అధికారులతో పంద్రాగస్టు వేడుకల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. త్వరితగతిన పనులు పూర్తి చేయించేందుకు విధులను కేటాయిస్తూ ఆదేశాలు జారీ చేశారు. గతేడాది కన్నా అత్యంత వైభవంగా నిర్వహించాలని సూచించారు. వేడుకల్లో పాటించాల్సిన ప్రోటోకాల్ విధానం, జాతీయ జెండా ఆవిష్కరణ, పోలీసు కవాతు, జిల్లా ఇన్చార్జ్ మంత్రి ప్రసంగం, స్వాతంత్ర సమర యోధుల కుటుంబాల సత్కారం, విద్యార్థినీ, విద్యార్థుల సాంస్కృ తిక కార్యక్రమాలు, ఉత్తమ అధికారులకు ప్రశంసా పత్రాలు, మొమెం టోల బహూకరణ, ప్రభుత్వ స్టాల్స్ సందర్శన ముగింపు కార్యక్రమం తదితర అంశాలపై కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, జిల్లా రెవెన్యూ అధికారి వినాయకం, ఆయా శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నేటి ఫ్యాప్టో ధర్నాకు తరలిరండి

విశాలాంధ్ర-చిలకలూరిపేట: ఫ్యాప్టో ధర్నాలో ఉపాధ్యాయులు అత్యధికంగా పాల్గొనాలని ఎస్టీయూ రాష్ట్ర కార్యదర్శి పోటు శ్రీనివాసరావు కోరారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ విద్యారంగ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం పోరాటం తప్ప మార్గం లేదన్నారు. పాత పెన్షన్ పునరుద్ధరణ, ప్రభుత్వ విద్యా వ్యవస్థను సంక్షోభంలోకి నెట్టివేయుచున్న జీవో నెంబర్ 117 రద్దు, డీఏలు ఎప్పటికప్పుడు చెల్లించాలని, పీఆర్సీ బకాయిలు వెంటనే చెల్లించాలని, విద్యా రంగానికి బడ్జెట్ కేటాయింపులు పెంచాలని, ఉపాధ్యాయుల పిఎఫ్, ఏపీ జిఎల్ఐ లోన్లను వెంటనే మంజూరు చేయాలనే తదితర డిమాండ్లతో ధర్నా కొనసాగుతుందన్నారు. ఉపాధ్యాయులను అణిచివేత, భయాందోళనలకు గురి చేసే విధానాలను విడనాడాలని, రెసిడెన్షియల్ స్కూల్స్, మోడల్ స్కూల్స్ తదితర అన్ని మేనేజ్మెంట్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో ఉపాధ్యాయులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

రేపు సీపీఐ జిల్లా కార్యవర్గ సమావేశం

విశాలాంధ్ర-నరసరావుపేట: ఈ నెల 13వ తేది ఉదయం 10 గంటలకు భారత కమ్యూనిస్టు పార్టీ పల్నాడు జిల్లా సమితి సమావేశం స్థానిక సీపీఐ కార్యాలయంలో జరుగుతుందని, సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని జిల్లా కార్యదర్శి మారుతీ వర ప్రసాద్ అన్నారు. ఈ సమావేశంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల పైన చర్చించి భవిష్యత్ కార్యక్రమాన్ని రూపొందించడం జరుగుతుందని, ఈ నెల 17వ తేదీ నుండి వచ్చే నెల 8వ తేదీ వరకు సిపిఐ ఆధ్వర్యంలో జరుగు బస్సు యాత్రను పల్నాడు జిల్లాలో జయప్రదం చేయుట గురించి, జిల్లాలో నియోజవర్గఅభివృద్ధి సదస్సులు ఇతర అంశాలు చర్చిరస్తారని అనారు. పార్టీ కౌన్సిల్, కార్యవర్గ సభ్యులు సభ్యులు సమావేశానికి సకాలంలో హాజరు కావాలని మారుతి వరప్రసాద్ కోరారు.

పాఠశాల తనిఖీ చేసిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-నరసరావు పేట: పట్టణంలోని మహా త్మా గాంధీ పురపాలక సంఘం బాలుర ఉన్నత పాఠశాలలను ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో తరగతి గదులు, వంటశాల, భోజనశాలను, బాత్ రూమ్‌లను పరిశీలించారు. విద్యార్థులకు మంచినీటిని అందించే ఆరో ఓ ప్లాంట్, పారిశుద్ధ్యత అధ్వానంగా ఉండటం గమనించిన పాఠశాల హెచ్ఎం, మున్సిపల్ సిబ్బంది, సచివాలయం సిబ్బంది, మీద ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం పార్టీ నేతలు, విద్యాశాఖ అధికారులతో కలిసి మధ్యాహ్నన్న భోజనం చేశారు. నరసరావుపేట పురపాలక సంఘం బాలుర ఉన్నత పాఠశాలలో అవసరమైన వసతులను ఉపాధ్యాయులు వివరించారు. పాఠశాలకు కావాల్సిన వసతులను తక్షణమే కల్పించాలని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి అధికారులకు ఆదేశించారు. విద్యాశాఖ అధికారులు, మున్సిపల్ సిబ్బంది, సచివాలయం సిబ్బంది, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రేపు ఫుట్‌బాల్ టోర్నమెంట్

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: ఈ నెల 13న ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయం, గుంటూరులో నల్లమల జోనల్ (గుంటూరు, పల్నాడు, బాపట్ల, ప్రకాశం) లెవెల్ సబ్ జూనియర్స్ బాయ్స్, గర్ల్స్ ఇంటర్ డిస్ట్రిక్ట్ ఫుట్బాల్ టోర్నమెంట్ జరుగుతుందని గుంటూరు జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ ప్రెసిడెంట్, ఏపీ ఫుట్బాల్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ కుమ్మర క్రాంతి కుమార్ తెలిపారు. శుక్రవారం స్థానిక అసోసియేషన్ కార్యాలయంలో నల్లమల జోనల్ స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో నల్లమల జోనల్ స్థాయి సబ్ జూనియర్స్ బాయ్స్ అండ్ గర్ల్స్‌కు సంబంధించిన టోర్నమెంట్ ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం గుంటూరులో జరపాలని తీర్మానం చేశారు. ఈ సమావేశాన్ని బాపట్ల జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ ప్రెసిడెంట్, ఏపీ ఫుట్బాల్ అసోసియేషన్ ట్రెజరర్ విజయకుమార్, పల్నాడు జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ సెక్రటరీ సుబ్రమణ్యం, తదితరులు పాల్గొన్నారు.

శ్రీనివాసరావుకు పీహెచ్‌డీ ప్రదానం

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం తెలుగు విభాగం నందు పరిశోధన చేసి గ్రంధం సమర్పించిన పి.శ్రీనివాసరావుకు పీహెచ్‌డీ ప్రదానం చేసినట్లు రీసెర్చ్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ పి కిరణ్మయి తెలిపారు. రీసెర్చ్ డైరెక్టర్‌గా డాక్టర్ చింతపల్లి సత్యన్నారాయణ వ్యవహరించారు. ప్రజాకవి సుంకర సత్యన్నారాయణ జీవితం-సాహిత్యోద్యమం అనే అంశంపై పరిశోధన చేశారు. శ్రీనివాసరావు ప్రస్తుతం మాచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అధ్యాపకులుగా పనిచేస్తున్నారు. పీహెచ్డీ అవార్డు అందుకోవడం పట్ల పలువురు తోటి అధ్యాప కులు, విద్యార్థులు బంధువులు అభినందనలు తెలిపారు.

CHANGE OF NAME

I, ALAPARTHI LAKSHMI SOWMYA KOMALI, W/o. ALAPARTHI GANGA RAO, Previously Called NALLAM LAKSHMI SOWMYA KOMALI (Old Name), D.No. 6-22, Kotha Ganeshuni Padu, Machavaram, Piduguralla, Palnadu Dist, A.P. My name from NALLAM LAKSHMI SOWMYA KOMALI (Old Name) to ALAPARTHI LAKSHMI SOWMYA KOMALI, (New Name). Today onwards use my new name for all further transactions.

బాపట్లలో పీజీ సెంటర్ ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : బాపట్ల పట్టణం విద్యా కేంద్రానికి బిందువు అని అలాంటిది జిల్లా కేంద్రంలో ప్రభుత్వ విద్యా సంస్థలు లేకపోవడంతో నేటికీ ఉన్నత విద్యా అభ్యసించాలంటే గుంటూరు విజయవాడ సుదీర్ఘ ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకుడు ఆర్యా తెలిపారు. ఎమ్మెల్యే కోన రఘుపతి శాసనమండలి సభ్యులు, కె ఎస్ లక్ష్మణరావు కలిసి బాపట్ల జిల్లాలో ప్రభుత్వ విద్యా సంస్థల ఏర్పాటు పై వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆర్య మాట్లాడుతూ జిల్లా లోని బాపట్ల జిల్లా కేంద్రంలో నాగార్జున యూనివర్సిటీకి అనుబంధంగా పిజి సెంటర్ ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వ ఇంజనీరింగ్ కాలేజీ ఏర్పాటు చేయాలని తెలిపారు. అదేవిధంగా ఎన్నో సంవత్సరాలుగా బాపట్ల జిల్లాలో ఉన్న విద్యారంగ సమస్యలను ప్రస్తావిస్తూ జిల్లా కేంద్రంలో ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలకు, ప్రభుత్వ జూనియర్ కళాశాలకు పక్కా భవనాలు నియమించాల అన్నారు. ఎస్సీ, ఎస్టీ బీసీ సంక్షేమ హాస్టలకు శాశ్వత భవనాలు నిర్మించాలని తెలిపారు.

కార్యకర్తలకు ఎప్పుడు అండగా ఉంటాం

- పేరాల సురేష్

విశాలాంధ్ర - కర్లపాలెం : వైఎస్సార్ సీపీ కార్యకర్తలకు నిత్యం అందుబాటులో ఉండి ఏ కష్టం వచ్చినా వారి వెన్నంటే ఉంటానని యాజలి వైఎస్సార్ సిపి ఇన్చార్జ్ పేరాల వెంకట సురేష్ స్పష్టం చేశారు. శుక్రవారం యాజలి గ్రామానికి చెందిన సురగాని చలమయ్య తల్లి అంజమ్మ శుక్రవారం మృతి చెందారు. ఈ నేపథ్యంలో సురేష్ పార్టీ నాయకులతో కలిసి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసి తనవంతుగా ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సిపి నాయకులు యాకోబు, బూత్ కన్వీనర్ రాజా, వార్డు మెంబర్ శ్రీనివాస రావు తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యే కోనాకు ఆట్ల నాగిరెడ్డి సన్మానం

విశాలాంధ్ర - కర్లపాలెం : కర్లపాలెం పంచాయితీ ఎంవీరాజుపాలెం పంచాయితీలో జరుగుతున్న గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే కోన రఘుపతి పాల్గొని ఇంటిటికి ప్రచారం నిర్వహించారు. పంచాయితీ సచివాలయ కన్వినర్ ఆట్ల నాగిరెడ్డి ఎమ్మెల్యే కోన రఘుపతిని, బాపట్ల మార్కెట్ యార్డు చైర్మన్ దొంతిబోయిన సీతా రామిరెడ్డిని గజమాలతో ఘనంగా సత్కరించారు. వారి వెంట నాయకులు మార్పు బెనర్జీ, దొంతిబోయిన జయభరత్‌రెడ్డి తదితరులున్నారు.

లోకాయుక్త చైర్మెన్‌ను కలిసిన ఎస్పీ

విశాలాంధ్ర - బాపట్ల : బాపట్ల జిల్లాకు వ్యక్తిగత పర్యటన నిమిత్తం వచ్చిన లోకాయుక్త చైర్మెన్, రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పి. లక్ష్మణ రెడ్డిని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ మర్యాదపూర్వకంగా కలిశారు. బాపట్ల మండలం పాండు రంగాపురంలో పుష్పగుచ్ఛం అందజేశారు.

బియ్యం, బిస్కెట్లు వితరణ

విశాలాంధ్ర - చీరాల రూరల్: ఎస్ఆర్అండ్ పీఎం హైస్కూల్ చీరాల వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలలో భాగంగా వాకర్స్ అసోసియేషన్ సెక్రెటరీ పోలుదాసు రామకృష్ణ పుట్టినరోజుని పురస్కరించుకొని ఆయన అందించిన ఆర్థిక సహకారంతో,చీరాలలోని కోటయ్య అనాథ వృద్ధాశ్రమానికి 25 కిలోల బియ్యం,బిస్కెట్ ప్యాకెట్లు, చైతన్య మనోవికాస పునరావాస కేంద్రంనకు 25 కిలోల బియ్యం,బిస్కెట్ ప్యాకెట్లు అందించారు. డాక్టర్ వి.అమృత పాణి,వలివేటి మురళీకృష్ణలు మాట్లాడుతూ 15వ వార్డు కౌన్సిలర్‌గా ప్రజలకు సేవ చేయటమేకాక, రోటరీ,వాకర్స్ అసోసియేషన్‌కి కూడా రామకృష్ణ విశేషసేవలు అందిస్తున్నారని కొనియాడారు. జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమరా వీరాంజనేయులు,పోలుదాసు రామకృష్ణ, గుర్రం బద్రి, సుభాషిణి, శీరాం రమేష్, చారుగుళ్ల ప్రసాద్, చింతా రమేష్, పూర్ణచంద్రరావు, తిరుపతిరావు, మధుసూధనరావు, వాకింగ్ సభ్యులు, ఆశ్రమ నిర్వాహకులు పాల్గొన్నారు.

ఉచిత మెగాకంటి వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే ఏలూరి

విశాలాంధ్ర - యద్దనపూడి : యద్దనపూడి జిల్లా పరిషత్ హైస్కూల్లో ఈనెల 13న నిర్వహించనున్న ఉచిత మెగా కంటి వైద్య శిబిరాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పిలుపునిచ్చారు. ఏలూరి నాగేశ్వ రరావు చారిటబుల్ ట్రస్ట్, నోవా అగ్రి గ్రూప్ ఆధ్వర్యంలో శంకర్ కంటి ఆసుపత్రి సౌజన్యంతో యద్దనపూడి జిల్లా పరిషత్ హైస్కూల్ లో ఆదివారం ఉదయం 8గంటల నుంచి ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆయన ప్రకటనలో తెలిపారు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. నియోజకవర్గ ప్రజలందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకోని విజయవంతం చేయాలన్నారు. అవసరమైన వారికి శంకర్ కంటి ఆసుపత్రిలో శస్త్ర చికిత్సలు అందిస్తారన్నారు. ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేసేందుకు ప్రజలను చైతన్యం చేసి పాల్గొనేలా చూడాలని కోరారు.

భవిష్యత్తు తరాల కోసం ప్రకృతిని కాపాడుకుందాం

- కలెక్టర్ రంజిత్‌బాషా

విశాలాంధ్ర - బాపట్ల : భావితరాల భవిష్యత్తు కోసం ప్రకృతిని కాపాడుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ప్రజలకు పిలుపునిచ్చారు. బాపట్ల నియోజకవర్గ పరిధిలోని పడమర బాపట్ల గ్రామ పంచాయతీలో శుక్రవారం యూ.పి. స్కూల్ వద్ద నా మట్టి నాదేశం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత్ దేశం బ్రిటీష్ పాలన నుండి విముక్తి పొంది 75 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా గత సంవత్సరం ఆజాద్ కా అమృత్ మహోత్సవం కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం చేపట్టడం జరిగిందన్నారు. అదే విధంగా ఈ సంవత్స రం నా మట్టి నాదేశం కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. దేశము కోసం వీరులు చేసిన త్యాగాల వల్ల మనకు స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. భారత జాతి మనుగడను కాపాడడానికి అందరూ కలిసి కట్టుగా ఉండాలన్నారు. చిన్నప్పటి నుండి పిల్లలకు మన సాంస్కృతిక సంప్రదాయాలు నేర్పాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బాపట్ల శాసన సభ్యులు కోన రఘుపతి మాట్లాడుతూ భారత దేశ రక్షణ కోసం ప్రాణ త్యాగాలు చేసిన వీరులను స్మరించుకోవాలన్నారు. మన ప్రాంతం మీద మన దేశం మీద ప్రతి ఒక్కరూ ప్రేమను కలిగి ఉండాలన్నారు. మానవ అభివృద్ధికి మొక్కలు నాటాలన్నారు. నీరు,మొక్కలు ఉంటేనే మానవ మనుగడ ఉంటుందన్నారు. ఈ సందర్భంగా పడమర బాపట్ల యూ.పి.స్కూల్ వద్ద నామట్టి నాదేశం శిలాఫలకాన్ని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా,ఎమ్మెల్యే కోన రఘుపతి ఆవిష్కరించారు. అనంతరం బాపట్ల మండలానికి చెందిన అమరవీరులు మర్రు పోలు జశ్వంత్ రెడ్డి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి తల్లిదండ్రులను సన్మానించారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. జాతీయ జెండా వందన చేశారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి.ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ అర్జున్,డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ వై.శంకర్ నాయక్,జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు, ఎంపీడీఓ రాధాకృష్ణ పాల్గొన్నారు.

పిడుగు పడి మహిళ మృతి

విశాలాంధ్ర - బల్లికురవ : మండల పరిధిలోని కొమ్మినేనివారిపాలెం గ్రామానికి చెందిన మన్యం చిన్నమ్మాయి 55 సంవత్సరాలు శుక్రవారం సాయంత్రం పిడుగు పడి మృతి చెందిన ఘటన చోటు చేసుకుంది. అందిన సమాచారం మేరకు శుక్రవారం మధ్యాహ్నం నుంచి పడుతున్న చిరుజల్లులకు పొలంలో తోటికూలీలతో బీరకాయలు కోస్తుం డగా చిన్నమ్మాయిపై పిడుగు పడటంతో ఒక్కసారి కుప్పకూలిపోయి అక్కడికక్కడే మృతి చెందింది.

అందుబాటులో ఎరువులు

విశాలాంధ్ర - చీరాల రూరల్ : మండలంలోని రైతు భరోసా కేంద్రాలలో డీఏపీ,యూరియా, 14-35-14 తదితర ఎరువులు అందుబాటులో ఉన్నాయని సాగుచేసే రైతులు వాటిని ఉపయోగించుకోవాలని చీరాల వ్యవసాయ సలహామండలి చైర్మన్ కావూరి రమణారెడ్డి అన్నారు.వ్యవసాయ సలహా మండలి సమావేశం చీరాల వ్యవసాయ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారిణి ఐ.సుమతి మాట్లాడుతూ రైతులు పండించే పంటను నమోదు చేయాలన్నారు. పీ ఎం కిసాన్, ఈకేవైసీ చేయించాలని కోరారు.

కొందరికే న్యాయం చేశారు..

కలెక్టర్‌కు 1998 డీఎస్సీ క్వాలిఫైడ్ అభ్యర్థుల వినతి

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : 1998 డిఎస్సీలో ఉద్యోగ అర్హత సాధించి 25 ఏళ్ల నిరీక్షణ తర్వాత ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కొందరికి మాత్రమే ఉద్యోగ భర్తి చేశారని 1998 డిఎస్సీ క్వాలిఫైడ్ అభ్యర్థుల జిల్లా కన్వీనర్ యన్.రత్నబాబు అన్నారు. ఆయన మాట్లాడుతూ ప్రతిపక్ష నాయ కుడిగా పాదయాత్ర చేసిన సందర్భంగా జగన్మోహ న్‌రెడ్డిని 1998 డిఎస్సీ క్వాలిఫైడ్ అభ్యర్థులు కలిసి తమకు న్యాయం చేయాలని విన్నవించగా వైఎస్సార్సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మీ అందరికి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. రత్నబాబు మాట్లాడుతూ 2022 జులైలో క్వాలిఫైడ్ అయి ఉద్యోగం చేయడానికి ఇష్టమున్న అభ్యర్థులు ఎవరైతే వున్నారో వారు తమ అభిప్రా యాలను తెలియజేయాలని ఆన్లైన్ ద్వారా కోరగా 7 వేల మంది పైగా అభ్యర్థుల సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ఆన్లైన్ ద్వారా పూర్తి చేశారన్నారు. జాబ్ క్యాలండర్ మంత్రివర్గ సమావేశంలో 5887మందికి భర్తీ చేస్తామని ప్రకటించారని తెలిపారు. కానీ 4072 మాత్రమే భర్తీ చేశారన్నారు. మిగిలిన 2326 మంది ఉండగా వారిలో 653 జనరల్, 1021 బలహీన, మైనారిటీలు, 652 ఎస్సీలలకు పోస్టులు ఇవ్వాలన్నారు. వీరిలో మహిళలు కూడ ఉన్నట్లు తెలిపారు. ఉద్యోగం ఇస్తున్న సందర్భంలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించలేదని ఓపెన్ మెరిట్లో ఓ.సి.లకు న్యాయం చేసి, బిసి, ఎస్.సి. మహిళ, పీహెచ్ అభ్యర్థులకు అన్యాయం చేశారన్నారు. ఇందులో కడప, కర్నూలు, ప్రకాశం, గుంటూరు, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, నెల్లూరు, కృష్ణా) ఎనిమిది ఉమ్మడి జిల్లాలకు పూర్తిగా అన్యాయం చేసి మమ్మల్ని వీధుల పాలు చేశారని వాపోయారు. ఈ కార్యక్రమంలో జి.గోపాలకృష్ణ అదనపు కన్వీనర్ బి. కోటేశ్వరరావు పాల్గొన్నారు.

సిబ్బందికి పోలీసు శాఖ అండగా ఉంటుంది

- జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్

విశాలాంధ్ర - చీరాల : నియోజకవర్గంలోని రామన్నపేట ఘటనపై పూర్తిస్థాయిలో దర్యాప్తు చేస్తున్నామని ఇందులో ఎంతటి వారున్న ఉపేక్షించేది లేదని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ అన్నారు. గురువారం వేటపాలెం మండలం రామన్నపేటలో శాసన సభ్యులు కరణం బలరామకృష్ణమూర్తి,మాజీ శాసనసభ్యులు ఆమంచి కృష్ణమోహన్ అనుచరుల మధ్య ఘర్షణ జరిగిన విషయం తెలిసిందే,ఇందులో ఇరు వర్గాల వారు రాళ్లతో దాడులు చేసుకోగా సమీపంలో విధులు నిర్వహిస్తున్న వేటపాలెం పోలీస్ స్టేషన్ కు చెందిన చెన్నుపాటి సునీత,చీరాల ఒకటవ పట్టణ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న తన్నీరు శ్రీనివాసరావుకు గాయాలయ్యాయి.చీరాల ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వీరిని శుక్రవారం మధ్యాహ్నం జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ పరామర్శించారు. సిబ్బంది ఆరోగ్య పరిస్థితిని సూపరింటెండెంట్ సుభాషిణి ని అడిగి తెలుసుకుని మెరుగైన వైద్యం అందించాలని సూచించారు.గాయాలైన సిబ్బందితో మాట్లాడి ధైర్యంగా ఉండాలని,పోలీసు శాఖ అండగా ఉంటుందని,వైద్య ఖర్చుల నిమిత్తం రూ 15 వేలు ఆర్థిక సహాయం చేశారు.సిబ్బందికి పోలీసు శాఖ అండగా ఉంటుందని అన్నారు. ఎస్పీ మాట్లాడుతూ రామన్నపేట ఘటనపై పూర్తి స్థాయి విచారణ చేస్తున్నామని, ఇరువర్గాలకు చెందిన సుమారు నలభై మందిపై కేసులు నమోదు చేస్తున్నామని అన్నారు. ఎస్పీ వెంట ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఒకటో పట్టణ, రెండో పట్టణ గ్రామీణ సీఐలు వి మల్లిఖార్జునరావు ఉన్నారు.

వేమూరు రైల్వే స్టేషన్‌లో ఆగిన ప్యాసింజర్ రైలు

- రైల్వే విద్యుత్తు లైన్‌పై పడిన తాడిచెట్టు, ఆగిన రైలు
- ఆలస్యంగా నడిచిన ప్యాసింజర్ రైలు

విశాలాంధ్ర - వేమూరు : వేమూరు నుండి రేపల్లె రైలు మార్గానికి మధ్యలో ఉన్న సూరేపల్లి డొంక సమీపంలో శుక్రవారం మధ్యాహ్నం విద్యుత్తు లైన్లు తెగిపడి పోవటంతో తెనాలి రేపల్లె పాసింజర్ రైలును వేమూరు వద్ద నిలుపుదల చేశారు. రెండున్నర గంటల సమయంలో ఈదురు గాలులతో కూడిన వర్షం పడింది. ఈ సందర్భంగా రైల్వే ట్రాక్ సమీపంలోని తాటి చెట్లు రైల్వే విద్యుత్తు ప్రధాన లైన్ పై పడ్డాయి. దీంతో విద్యుత్ లైన్లు కట్ అయ్యాయి. అదే సమయంలో తెనాలి నుండి రేపల్లె ప్యాసింజర్ రైలు వేమూరు సమీపానికి రాగానే అధికారులు వేమూరు స్టేషన్లోనే రైలును నిలుపుదల వేశారు. సమాచారం అందుకున్న గుంటూరు డివిజన్ రైల్వే శాఖ ఉన్నతాధికారులు విద్యుత్ లైన్ మరమ్మతులు చేపట్టేందుకు కవర్ కార్ సిబ్బందిని సంఘటనా స్థలానికి పంపారు. సిబ్బంది నాలుగు గంటలకల్లా లైన్ మరమ్మతులు చేపట్టి ఐదున్నర గంటలకు లైన్ క్లియర్ చేసి విద్యుత్ సరఫరాను అందించారు. మధ్యాహ్నం మూడు గంటల నుండి వేమూరు రైల్వే స్టేషన్ లో ఆగి ఉన్న రైలు సాయంత్రం5.45 గంటలకు రేపల్లెకు బయలుదేరింది. దాదాపుగా2.45 గంటల ఆలస్యంగా రైలు రేపల్లెకు చేరుకుంది. దీంతో ప్రయాణికులు అసౌకర్యానికి గురయ్యారు.

అభివృద్ధి పనుల పరిశీలనలో కరణం

విశాలాంధ్ర - చీరాల రూరల్ : చీరాల నియోజకవర్గంలోని పెండింగ్ హౌసింగ్ సమస్యలపై హౌసింగ్ అధికారులతో కలిసి సమీక్షా సమావేశాన్ని స్థానిక శాసన సభ్యులు కరణం బలరామకృష్ణ మూర్తి నిర్వహించారు.మునిసిపల్ పరిధిలోని పాపరాజుతోటలో నిర్మాణం జరుగుతున్న అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ పనులను శుక్రవారం పరిశీలించారు. చేనేత పురి గ్రామంలో హ్యాండ్‌లూమ్ పార్కుకు సంబంధించిన స్థలాన్ని సందర్శించారు. చీరాల మునిసిపల్ పరిధిలో 31వ వార్డులో జరుగుతున్న పనులను పరిశీలించారు. ఎస్ ఆర్ అండ్ పీఎం హైస్కూల్ లో 15 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న జిమ్ భవన నిర్మాణ పనులు పరిశీలించారు. అధికారులకు తగు సూచనలు చేసి, పనులు వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలలో అధికారులు, సిబ్బంది, కౌన్సిలర్లు, వైకాపా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించండి

విశాలాంధ్ర - చీరాల : రోగులకు మెరుగైన వైద్యసేవలను అందించాలని చీరాల శాసన సభ్యులు కరణం బలరామకృష్ణ మూర్తి అన్నారు.శుక్రవారం చీరాల ఏరియా వైద్యశాలను శాసన సభ్యులు కరణం బలరామ కృష్ణమూర్తి సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కరణం బలరామ కృష్ణమూర్తి మాట్లాడుతూ వార్డులో వసతులను పరిశీలించామని రామన్నపేట ఘటనలో గాయమైన చెన్నుపాటి సునీతను పరామర్శించామని,రోగులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని అధికారులకు సూచించామన్నారు.కాగా గతరాత్రి వైస్సార్సీపీ నియోజకవర్గ ఇంచార్జి కరణం వెంకటేష్ కానిస్టేబుల్ చెన్నుపాటి సునీతను కలసి అధైర్య పడొద్దని అండగా ఉంటామని ధైర్యం చెప్పారు.

సాగు చేసిన పంట ఈ - క్రాప్ నమోదు చేసుకోవాలి

విశాలాంధ్ర - మార్టూరు : మండలంలోని రైతులు అందరూ తమ గ్రామ పరిధిలోని రైతు భరోసా కేంద్రాలలో తాము సాగు చేసిన పంట ఈ క్రాప్ ద్వారా నమోదు చేయించుకోవాలని మార్టూరు ఉద్యాన అధికారి బి.హనుమంత్ నాయక్ కోరారు. పంట నమోదు కార్యక్రమం శుక్రవారం నుంచి మండలంలో మొదలు పెట్టడం జరిగింది. రైతులు తమ పరిధిలోని రైతు భరోసా కేంద్రాల్లో ఆధార్ కార్డు జిరాక్స్ పొలం పట్టాదార్ పాస్ పుస్తకం తీసుకెళ్లి సాగు చేసిన పంట పొలాల్లో ఫోటో దిగితే ఈక్రాప్ నమోదు పూర్తయినట్లానని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా రాజుపాలెం గ్రామంలోని పొలాలను సందర్శించి పంట నమోదు కార్యక్రమం పర్యవేక్షించడం జరిగింది. రైతులు తప్పనిసరిగా తమ పొలాల వద్ద నుంచుని తాము ఏపంట సాగు చేస్తున్నారో అదే పంటను నమోదు చేయించుకోవాలని కోరడం జరిగింది.

చీరాల టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఎంఎం కొండయ్య అరెస్ట్

విశాలాంధ్ర - వేటపాలెం: మండల పరిధిలోని రామన్న పేట పంచాయతీ పరిధిలో జరగనున్న ఉపఎన్నికలలో అధికార పార్టీ ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారని చీరాల నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి ఎం.ఎం కొండయ్య అన్నారు. రావన్నపేటలో ఖాళీ అయిన వార్డు ఉపఎన్నికలకు 16 నామినేషన్లు దాఖలైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ప్రకటించారు.అయితే కేవలం అధికార పార్టీ వైసీపీ ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తికి సంబంధించిన వ్యక్తుల నాలుగు నామినేషన్లు మాత్రమే ఉన్నట్లు ప్రకటించడం వెనక తీవ్రకుట్ర జరిగిందని ఆయన ఆరోపించారు. జరిగిన అన్యాయంపై కార్యకర్తలతో కలసి చీరాల ఆర్డీవో ఆఫీస్‌కు వెళుతున్న క్రమంలో చీరాల రూరల్ సీ.ఐ.మల్లికార్జునరావు ఆధ్వర్యంలో ఆయనను అదుపులోనికి తీసుకొని వేటపాలెం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి తన కొడుకు కరణం వెంకటేష్‌కు రాజకీయ వారసత్వాన్ని అందించాలని ఇలాంటి దుర్మార్గా చర్యలకు ఒడికట్టారన్నారు. గతంలో ఉన్నవారిని రౌడీలుగా చూయించి ఈయన ఎన్నికలలో గెలుపొందారని ప్రజాస్వామ్యాన్ని కూని చేసే చర్యలు మానుకోవాలని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల నియామావళి సందర్భంగా 30 యాక్ట్ అమలులో ఉన్న కారణంగా గుంపులుగా వెళుతున్న వీరిని అదుపులోకి తీసుకుంటున్నట్లు చీరాల రూరల్ సీఐ మల్లికార్జునరావు తెలిపారు.

ఆజాదీకా అమృత్ మహోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - చీరాల రూరల్ : ప్రజల్లో దేశభక్తిని పెంచేందుకు నా భూమి నా దేశం,నేల తల్లికి నమస్కారం, వీరులకు వందనం తదితర కార్యక్రమాలను చీరాల ఎంపీడీఓ కె.నేతాజీ ఆధ్వర్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల ప్రకారం నిర్వహించారు.నేల తల్లికి నమస్కారం వీరులకు వందనం ద్వారా ప్రజల్లో దేశభక్తిని ప్రేరేపించేందుకు, వారిని ఉత్తేజ పరిచేందుకు ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ వేడుకలను మండల పరిధిలోని దేవినూతల,కావూరివారిపాలెం,గవినివారి పాలెం, రామకృష్ణాపురం, సాల్మాన్ సెంటర్, దీవాంగపురి, గ్రామపంచాయతీలలో నిర్వహించారు. శిలాఫలకం, పంచ ప్రాన్ ప్రతిజ్ఞ వసుధకు వందనం, వీరోం కా వందన్, జెండావందనం, జాతీయగీతం కార్యక్రమాలను నిర్వహించారు. మొక్కలు నాటారు. మిలిటరీ లో పనిచేసిన వారిని సన్మానించారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి ఎస్ కే అబ్దుల్ సత్తార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దేశ స్వాతంత్ర్యం గురించి తెలుసుకుని స్ఫూర్తి పొందాలని దేశభక్తిని పెంపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డీ మురళీ బాపూజీ ఉన్నారు.

విశాలాంధ్ర బాపట్ల జిల్లా

దేశభక్తిని పెంపొందించుకోవాలి

విశాలాంధ్ర - నిజాంపట్నం : ప్రతి ఒక్కరూ దేశభక్తిని పెంపొందించుకోవాలని ఎంపీడీఓ ఎస్.నాగలక్ష్మి, మండల స్పెషల్ ఆఫీసర్ సురేష్, సర్పంచ్ శౌంతి శ్రీనివాసరావు పేర్కొన్నారు. మండల ంలోని అడవులదీవి సచివాలయం వద్ద శుక్రవారం నా భూమి - నా దేశం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా శిలాఫలకం ప్రారంభం, జాతీయ జెండా ఆవిష్కరణ - ప్రతిజ్ఞ, విద్యార్థులతో ర్యాలీ, మొక్కలు నాటే కార్యక్రమాలు చేశారు. ఆజాదీ కా అమృత్ మహోత్సవంలో భాగంగా స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా దేశవ్యాప్తంగా అన్ని గ్రామాలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.అనంతరం మాజీ సైనికులను సన్మానించారు.ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ యార్లగడ్డ భాగ్యలక్ష్మి మదన్, సెక్రటరీ డేవిడ్, సచివాలయం సిబ్బంది, మాజీ సైనికులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - కొల్లూరు : ఎంత ఉన్నత స్థితికి చేరుకున్న మాతృభూమిని మరువకూడదని, దేశభక్తిని పెంపొందించుకోవాలని ఎంపీడీవో ఐ సత్యనారాయణ రావు తెలిపారు. కొల్లూరు మండలంలో దోనేపూడి, కొల్లూరు, ఆవుల వారి పాలెం గ్రామాలలో ఆ జా ది కాఅమృత్‌లో భాగంగా శుక్రవారం నా భూమి, నా దేశం, నా మట్టి, వీరులకు వందనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా అన్ని గ్రామాలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు గ్రామస్థాయిలో శిలాఫలకాలు ఏర్పాటు చేయడం స్వాతంత్ర సమరయోధులు, అమరవీరులను స్మరించుకుంటూ గ్రామ గ్రామాన మట్టిని సేకరించి అలా సేకరించిన మట్టితో ఢిల్లీ పార్లమెంటు ఆవరణలో అమరవీరుల స్థూపం ఏర్పాటు చేసేందుకు వినియోగించనున్నట్లు ఆయన తెలిపారు. జాతీయ జెండాని ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. అనంతరం పంచాయతీ కార్యాలయం నుండి ర్యాలీగా బస్టాండ్ సెంటర్లో ఉన్న స్వాతంత్ర సమర యోధుల విగ్రహాల కి పూలదండలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్ర మంలో తహ,సిల్దారు ఏ శ్రీనివాసరావు ,ఎంఈఓ టీవీఎస్ జ్యోతి, సర్పంచ్ రమావత్ విజయ, పంచాయతీ ఈఓబి మల్లికార్జున, వైస్ ఎంపీపీ, మురాల రాంబాబు, పలువురు ఎంపీటీసీ సభ్యులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

బాలికపై అత్యాచారం

విశాలాంధ్ర - పిట్టలవానిపాలెం : మైనర్ బాలికపై యువకుడు అత్యాచారం చేసిన సంఘటన శుక్రవారం వెలుగులోకి వచ్చింది.చందోలు ఎస్ఐ రాజశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని భవనంవారిపాలెం పంచాయతీ పరిధిలోని కొత్త రెడ్డిపాలెం గ్రామంలో నివాసం ఉండే 13 ఏళ్ల మైనర్ బాలికను గురువారం అదే గ్రామానికి చెందిన యువకుడు ఓ దుకాణం వద్దకు తీసుకువెళ్లి ఆ బాలికకు బిస్కెట్ ప్యాకెట్లు ఇప్పించి యువకుడు తన ఇంట్లో కి తీసుకువెళ్ళి బాలిక పై అత్యాచారం చేశాడు. దీంతో జరిగిన సంఘటనను ఆ బాలిక తల్లిదండ్రులకు చెప్పి పోలీసులకు ఫిర్యాదు ఇచ్చిందన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

డ్రిప్, స్ప్రింకర్ల ద్వారా నీటిని, విద్యుత్‌ను ఆదా చేసుకోవచ్చు

విశాలాంధ్ర- అద్దంకి : డ్రిప్,స్ప్రింకర్ల పరికరాలను రైతులు తమ పంట పొలాలలో అమర్చుకోవడం ద్వారా నీటిని,విద్యుత్‌ను ఆదా చేసుకోవచ్చునని శాప్‌నెట్ చైర్మన్ నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య అన్నారు. ఉద్యానశాఖ, మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో అద్దంకి నియోజక వర్గానికి బాపట్ల జిల్లా కలెక్టర్ మంజూరు చేసిన45 మంది రైతులకు శుక్రవారం స్థానిక మార్కెట్ యార్డు కార్యాలయం నందు డ్రిప్,స్ప్రింకర్ల పరికరాలను కృష్ణచైతన్య పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టు డైరెక్టర్ బివి,రమణ మాట్లాడుతూ డ్రిప్ పరికరాలు 90శాతం సబ్సిడితో,స్ప్రింకర్లు 55శాతం సబ్సిడితో బాపట్ల జిల్లాలో 2023-24 సంవత్సరానికి 1080మంది రైతులకు గాను 1300 హెక్టార్లలో లక్ష్యంగా ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. గత సంవత్సరం 2022-23కు 1451 మంది రైతులకు 1209 హెక్టార్లలో డ్రిప్,స్ప్రింకర్ల పరికరాలు మంజూరు చేసి ఇవ్వడం జరిగందన్నారు. ఈపరికరాలతో పండ్ల తోటలైన అరటి, బొప్పాయి, జామ, మామిడి, మిరప వివిధ రకాలైన కూరగాయలు, వ్యవసాయ పంటలైన మొక్కజొన్న, వేరుశనగ, పత్తి మొదలైన అన్ని పంటలకు వాడుకొని నాణ్యమైన అధిక దిగుబడులు సాధించవచ్చన్నారు.

మార్కెట్ యార్డు సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేత

విశాలాంధ్ర- అద్దంకి : మార్కెట్ రుసుం వసూలలో ఉత్తమ స్థానంలో అద్దంకి వ్యవసాయ మార్కెట్ యార్డును నిలిపినందుకు వారి సేవలకు మార్కెట్ కమిటి ఉద్యోగులకు,సిబ్బందికి శుక్రవారం స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డు కార్యాలయం నందు జరిగిన కార్యక్రమంలో నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య ప్రశంశా పత్రాలను అందజేశారు.

ముగిసిన నామినేషన్ల తిరస్కరణ పర్వం

విశాలాంధ్ర - వేటపాలెం : మండల పరిధిలోని రామన్నపేట పంచాయితీ బై ఎలక్షన్లలో భాగంగా ఆరవ వార్డు, పదవ వార్డు ఎన్నికల నామినేషన్ల పర్వంలో శుక్రవారం నామినేషన్ల తిరస్కరణ పర్వం ముగిసింది. రామన్నపేట పంచాయితీలో మొత్తం 14 వార్డులు ఉండగా ఆరవ వార్డు నెంబర్ చేవూరి సత్యంబాబు, పదవ వార్డుకి చెందిన గౌర బత్తెన రామారావు చనిపోవడంతో ఖాళీ అయ్యాయి. వార్డు నెంబర్లకు ఎలక్షన్ కమిషన్ ఎన్నికల నిర్వహణకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. మొత్తం 14 మంది అభ్యర్థులు నామినేషన్ వేయగా 10 నామినేషన్లు తిరస్కరించబడ్డాయని ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఏ. కాశీ విశ్వనాథ్ తెలిపారు. ఆరవ వార్డులో పొట్లూరి మహాలక్ష్మయ్య, కోమరగిరి శ్రీనివాసరావు బరిలో నిలవగా పదవ వార్డ్‌లో గౌరవ బత్తిన నాగరాజుకుమారి, గౌరవ బత్తిన ఎలమందేశ్వరరావు బరిలో నిలిచారు.